# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 8

శనివారం, సెప్టెంబరు 2, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## సీఎం చిత్రపటానికి రక్త తిలకం

### జనగామ టికెట్‌కు ఆప్కో మాజీ చైర్మన్ వేడుకోలు

**కొమురవెల్లి (సిద్దిపేట):** బీసీ నేతనైన తనకే జనగామ టికెట్ కేటా యించాలని కోరుతూ ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు సీఎం కేసీఆర్ చిత్రపటానికి రక్త తిలకం దిద్దారు. ఆయన శుక్ర వారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జునాలయ రాజగోపురం ఎదుట బొటనవేలిని బ్లేడ్‌తో కోసుకొని సీఎం కేసీఆర్ చిత్రపటానికి రక్త తిలకం దిద్దారు. అంతకుముందు కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని కొమురవెల్లి మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ముడుపు కట్టారు. అనంతరం మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు బీఆర్ఎస్ టికెట్ ఇస్తే పార్టీలకతీతంగా గెలిపించేందుకు ప్రజలు ముందుకు వస్తున్నారని చెప్పారు.





## గాంధీ మార్గంలో తెలంగాణ

స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో సీఎం కేసీఆర్

సమీకృత, సమ్మిళిత, సమగ్ర అభివృద్ధితో దేశానికే దిక్సూచిగా తెలంగాణ మోడల్

సంక్షేమం, అభివృద్ధి రెండూ సమపాళ్లలో అమలు చేస్తున్నాం

సకల జనులకు ప్రగతి ఫలాలు పంచడమే స్వాతంత్ర్యోద్యమానికి నిజమైన నిర్వచనమని వ్యాఖ్య

2

హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఘనంగా వేడుకలు



## 'కార్నింగ్' పెట్టుబడి రూ.934 కోట్లు

రాష్ట్రంలో గొరిల్లా గ్లాస్‌ల తయారీ కేంద్రం ఏర్పాటుకు ముందుకొచ్చిన దిగ్గజ సంస్థ

2

హైదరాబాద్ కేంద్రంగా ప్లాంట్.. 800 మందికి ఉద్యోగావకాశాలు

**అమెరికాలో మంత్రి కేటీఆర్‌తో భేటీలో కార్నింగ్ ప్రతినిధి బృందం నిర్ణయం**

**హైదరాబాద్:** మెటీరియల్స్ సైన్స్ రంగంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కార్నింగ్ సంస్థ తెలంగాణలో రూ. 934 కోట్ల భారీ పెట్టుబడితో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేయబోయే ఈ ప్లాంట్ ద్వారా మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అవసరమైన గొరిల్లా గ్లాస్‌లను కార్నింగ్ తయారు చేయనుంది. 172 ఏళ్ల చరిత్రగల కార్నింగ్

# కలిసొస్తే బీఆర్ఎస్‌కు కష్టమే!

## ఒకేసారి ఎన్నికలతో గులాబీ పార్టీకి ఇబ్బందే

**ఈ భయంతోనే 2018లో ముందస్తుకు కేసీఆర్!**

**'జమిలి' కాకపోతే పది రాష్ట్రాలతో లోక్‌సభ ఎన్నికలు!**

**అప్పుడు తెలంగాణ ఎన్నికలు ఆలస్యమయ్యే చాన్స్**




- ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్
- ఆరు నెలల దాకా ప్రచారంతో అభ్యర్థులకు భారం
- పుంజుకున్న కాంగ్రెస్.. ఇండియా బలపడటంతో మేలు

2



## ఖమ్మంలో గులాబీ బేజారు

### తుమ్మల బీఆర్ఎస్‌ను వీడితే ఓటు బ్యాంకుకు భారీ గండి!



- జిల్లాలో పార్టీని బలోపేతం చేసింది ఆయనే.. 2014లో బీఆర్ఎస్‌కు 1.55లక్షల ఓట్లే
- తుమ్మల చేరిక 2018లో కారుకు 6.74 లక్షల ఓట్లు! టీడీపీ ఓట్లను మళ్లించిన మాజీ మంత్రి
- ఆయన గుడ్‌బై చెబితే కారుకు పంక్చరే.. ఇప్పటికే పొంగులేటి దూరం కావడంతో బలమైన దెబ్బ
- తుమ్మల సైతం కాంగ్రెస్‌లో చేరితే ఎన్నికల్లో జోష్!

**ఖమ్మం, సెప్టెంబరు 1:** దాదాపు నాలుగు దశాబ్దాల రాజకీయ పయనం.. జిల్లావ్యాప్తంగా అనుచర, అభిమాన గణం.. మూడు వేర్వేరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన అరుదైన నేపథ్యం.. ఏ పార్టీకైనా ఆ యనే బలం.. తనకంటూ ప్రత్యేక బల గం.. ఇదీ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన తుమ్మల నాగేశ్వరరావు ప్రస్థానం..!

అలాంటి నాయకుడు ఎన్నికల ముంగిట అధికార బీఆర్ఎసను వీడనున్నారు. కాంగ్రెసలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అధికార పార్టీకి ఈ పరిణామం


- మిగతా 2వ పేజీలో



## ఆ పోలీసుల పేర్లను రాసి పెట్టండి..

అధికారంలోకి రాగానే సంగతి చూద్దాం

- 2లో



## ఓటమి భయంతోనే బీజేపీ జమిలి ఆలోచనలు

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు మాదే

- 2లో




## ముందస్తుకు వెళ్లే ఆలోచనే లేదు

విపక్షాలకు ఎన్నికల జ్వరం పట్టుకుంది

- 2లో





## మీసం మెలేసిన కొండా.. ✗ తొడగొట్టిన ఇనగాల

- పరకాల కాంగ్రెస్ సమావేశంలో వర్గపోరు
- సమావేశం కాకుండానే వెళ్లిపోయిన పరిశీలకుడు దల్వీ

2

**ఆత్మకూరు:** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మీసం మెలేయగా.. మరో నేత ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి తొడకొట్టడం.. ఇరువర్గాల కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు...వెరసి హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమా వేశంలో ఉద్రిక్తత నెలకొంది. శుక్రవారం ఆత్మకూర్ మండలం అగ్రంపహాడ్‌లోని జరిగిన సమావేశానికి పార్టీ వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ రవీంద్ర ఉత్తమ్‌రావు దల్వీ హాజరయ్యారు. సమావేశం ప్రారంభంకాగానే మాజీ ఎమ్మెల్సీ కొండా, పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి వర్గీయులు..

## 'చలో గజ్వేల్' భగ్నం

### అరెస్టులతో కామారెడ్డిలో ఉద్రిక్తత

**కామారెడ్డి:** సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి పేరిట జరిగిన వనరుల విధ్వంసాన్ని ప్రజలకు చూపించడం కోసం బీజేపీ చేపట్టిన 'చలో గజ్వేల్' కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. బీజేపీ కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటరమణారెడ్డిని ఒకరోజు ముందుగానే గురువారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేసి బిచ్కుంద పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

2



## టీచర్ల పదోన్నతులు, బదిలీలు షురూ!

రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

**10,000 మంది పదోన్నతులకు..**

**58,000 మంది బదిలీలకు అర్హులని ఓ లెక్క**

- 5 వరకూ దరఖాస్తుకు అవకాశం
- 7 వరకూ ఆన్‌లైన్‌లో పరిశీలన
- 12న సీనియారిటీ జాబితా వెల్లడి
- అక్టోబర్ 3న బదిలీల ఉత్తర్వులు
- విద్యాశాఖ షెడ్యూల్ ఖరారు



**హైదరాబాద్:** టీచర్ల బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన షెడ్యూల్‌ను విద్యాశాఖ రూపొందించింది. ఈ నెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకూ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ ప్రక్రియ మొత్తం ఆన్ లైన్‌లోనే జరుగుతుంది. 6, 7 తేదీల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన కాపీలను డీఈవో కార్యాలయంలో నేరుగా అం దించాల్సి ఉంటుంది. ఈ నెల 12, 13 తేదీల్లో అన్ని జిల్లాల్లోనూ సీనియారిటీ జాబితాలను ప్రదర్శిస్తారు.

2

## ఆ గ్రామాల్లో తీర్మానాలు ఎన్నికల స్ఫూర్తికి విరుద్ధం

సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలిపిన సర్పంచ్‌లపై చర్యలు తీసుకోవాలి.. ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు

2లో

## ఎన్నికలకు ముందే కాంగ్రెస్ కాడి ఎత్తేసింది

షబ్బీర్ అలీ వ్యాఖ్యలపై మంత్రి వేముల

# 'చలో గజ్వేల్' భగ్నం

**కామారెడ్డి:** శుక్రవారం ఉదయం నుంచి భారీసంఖ్యలో బీజేపీ శ్రేణులు వెంకటరమణారెడ్డి ఇంటికి తరలిరాగా, వారిని కూడా పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్లకు తీసుకెళ్లారు. దీంతో జిల్లాకేంద్రంలో ఉద్రిక్త పరిస్థి తులు నెలకొన్నాయి. వెంకటరమ ణారెడ్డి అరెస్టును నిరసిస్తూ బిచ్కుంద పోలీస్‌స్టేషన్ వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార ఆధ్వర్యంలో కార్యకర్తలు, నేతలు ఆందోళన చేశారు. రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ ఆందోళన చేపట్టారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు కారులో హైదరాబాద్ నుంచి బిచ్కుంద పోలీసుస్టేషన్‌కు బయలుదేరగా పెద్దకొడప్‌గల్ మండలకేంద్రం శివారులో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన నడుచుకుంటూ పెద్దకొడప్ గల్‌కు చేరుకుని రెండుగంటలపాటు నిరీక్షించారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మాజీమంత్రి ఈటల రాజేందర్‌కు ఆయన ఫోన్ చేసి ఇక్కడి పరిస్థితిని వివరించారు. పోలీసులు సాయంత్రం వెంకట రమణా రెడ్డిని విడిచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌లో అక్రమాలు వెలుగులోకి వస్తాయని, సీఎం చెబుతున్న అభివృద్ధికి సంబంధించిన గుట్టు రట్టవుతుందన్న ఉద్దేశంతోనే తనను అడ్డుకున్నారని ఆరోపించారు.

# మీసం మెలేసిన కొండా.. తొడగొట్టిన ఇనగాల

(మొదటి పేజీ తరువాయి)

పోటాపోటీ నినాదాలు చేశారు. పీసీసీ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ శోభారాణి కలగజేసుకుని వ్యక్తిగత నినాదాలు చేయొద్దని.. పార్టీ నినాదాలు, జాతీయ నేతల నినాదాలు చేయాలని చెప్పినా ఫలితం కనిపించలేదు. నినాదాలు చేస్తే పంపిస్తామని చెప్పినా కార్యకర్తలు శాంతించలేదు. దీంతో మధ్యలోనే దల్వీ కార్యకర్తలను ఉదేశించి మాట్లాడి వెళ్లిపోయారు. ఆయనతో పాటు వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు ఎర్ర బెల్లి స్వర్ణ, నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ సిరి సిల్ల రాజయ్య బయటికి వెళ్లిపోవడంతో సమావేశం ముగిసింది. సమావేశప్రాంగణం బయట కొండా, ఇనగాల ఒకరినొకరు ఎదురు పడ్డారు. ఆ సమయంలో కొండా మీసం మెలేయడం, ఇనగాల తొడ గట్టడం చర్చనీయాంశంగా మారింది.

# ఆ గ్రామాల్లో తీర్మానాలు.. ఎన్నికల స్ఫూర్తికి విరుద్ధం

**హైదరాబాద్:** కామారెడ్డి నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్‌ను ఎన్నుకోవాలని కోరుతూ ఆ నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు తీర్మానాలు చేయడం ఎన్నికల స్ఫూర్తికి విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఈ మేరకు తమ లెటర్‌హెడ్‌ల మీద తీర్మానాలు చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లపై చర్యలు తీసుకుని పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ మాజీమంత్రి షబ్బీర్ అలీ, సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో) వికాస్ రాజ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి ఫిర్యాదు అందజేశారు. సీఎం కేసీఆర్ గత నెల 21న 115 మంది బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించగా, అధికార దుర్వినియోగం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మాచారెడ్డి మండలంలోని కొన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు లెటర్‌హెడ్‌లపై సీఎం కేసీఆర్ అభ్యర్థిత్వానికి మద్దతు తెలుపుతూ తీర్మానాలు చేయడం ఎన్నికల స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఇలా తీర్మానాలు చేయ డం పట్ల ఎమ్మెల్సీ కె.కవిత హర్షం వ్యక్తం చేస్తూ ట్వీట్‌లు చేశారనే విషయాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. కవితపై కేసులు నమోదు చేయా లని డిమాండ్ చేశారు. అంతకుముందు వారు గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు.

# ఎన్నికలకు ముందే కాంగ్రెస్ కాడి ఎత్తేసింది

### షబ్బీర్ అలీ వ్యాఖ్యలపై మంత్రి వేముల

**హైదరాబాద్:** "కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ ఆరో పణల్లో అభద్రతా భావం, నైరాశ్యం కనిపిస్తోంది. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ కాడెత్తేసింది. ఓటమి ఖాయం అయిందని నిర్ణయించుకొని అసత్య ఆరోపణలకు తెరలేపింది. ఎన్నికల్లో ఓటమి ఎరుగని కేసీఆర్ గురించి ఎనిమిదిసార్లు పోటీ చేస్తే ఆరుసార్లు ఓడిపోయిన షబ్బీర్ అలీ వ్యాఖ్యలు హాస్యాస్పదం" అని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో విమర్శించారు. తెలంగాణలో ఏ మూల నుంచి కేసీఆర్ పోటీ చేసినా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడతారన్నారు. కామారెడ్డి నుంచి పోటీ చేయాలని ఉమ్మడి నిజా మాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులమంతా ఆయన్ను కలసి విజ్ఞప్తి చేస్తే అక్కడి నుంచి కూడా పోటీకి కేసీఆర్ ఒప్పుకున్నారని గుర్తుచేశారు. కేసీఆర్‌ను గెలిపించాలని నియోజకవర్గంలోని ఏకగ్రీవ తీర్మా నాలు చేసుకుంటుంటే దాన్ని ఈసీకి షబ్బీర్ అలీ ఫిర్యాదు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.

# 'కార్నింగ్' పెట్టుబడి రూ.934 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

తన తయారీ కేంద్రం ఏర్పాటు ద్వారా భారత్‌లో అడుగుపెట్టనుంది. ఈ భారీ పెట్టుబడితో 800 మందికిపైగా ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో కార్నింగ్ సంస్థ సీనియర్ ఉపాధ్యక్షుడు జాన్ బెయిని ప్రతినిధి బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్స్, అనుబంధ రంగాలకు తెలంగాణ హబ్‌గా మారుతున్న తీరును కేటీఆర్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం గత 9 ఏళ్లలో చేపట్టిన కార్యక్రమాలను తెలియజేశారు. యాపిల్ ఐఫోన్లను తయారు చేసే ఫాక్స్‌కాన్ సంస్థ భారీ ఎత్తున తయారీ కేంద్రాన్ని తెలంగాణలో ఏర్పాటు చేస్తున్న విషయాన్ని, ప్రభుత్వ పాలసీలను ఆ సంస్థ ప్రశంసించడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన కార్నింగ్ ప్రతినిధి బృందం.. తెలంగాణలో పెట్టుబడి పెట్టాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఉన్న వ్యాపార అనుకూలతలతోపాటు ఎలక్ట్రానిక్స్, అనుబంధ రంగాల్లో తయారీరంగ పెట్టుబడుల కోసం తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న చొరవ, ప్రోత్సాహాన్ని దృష్టిలో ఉంచుకొని ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్రాన్ని ఎంచుకున్నట్లు కార్నింగ్ సంస్థ ప్రతినిధులు మంత్రి కేటీఆర్‌కు తెలిపారు. దీంతో కార్నింగ్ సంస్థకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. సంస్థ కార్యకలాపాల ప్రారంభానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో పెట్టుబడుల ద్వారా భారీ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, తెలంగాణ యువతకు ఈ రంగంలో ఉద్యోగావకాశాలు రావడం తనకు అత్యంత సంతోషాన్ని ఇస్తుందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ భేటీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, పెట్టుబడుల ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఐటీ శాఖ ఎలక్ట్రానిక్స్ డైరెక్టర్ సుజయ్ కారంపురి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మార్గంలో తెలంగాణ

**హైదరాబాద్:** దేశ స్వాతంత్ర్య పోరాట ఆశయాలకు అనుగుణంగా, గాంధీ మార్గంలో తెలంగాణ ఉద్యమం కొనసాగిందని.. ఆ ఆశయాలకు అనుగుణంగానే తెలంగాణలో పరిపాలన కొనసాగుతోందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. భారతదేశం ఆత్మ గ్రామాల్లోనే ఉందని మహాత్మా గాంధీ పదే పదే చెప్పేవారని.. ఆ మాటల ప్రేరణతోనే గ్రామీణ జీవన ప్రమాణాలను అభివృద్ధి చేసుకుంటున్నామని చెప్పారు. గ్రామాల నుంచి పట్టణాలు, నగరాల దాకా.. వ్యవసాయం మొదలుకొని, పరిశ్రమలు, ఐటీ రంగాల అభివృద్ధి దాకా.. గిరిజనులు, దళితులు, మైనారిటీల నుంచి అగ్రవర్ణ పేదలదాకా అందరికీ, అన్ని అంశాలకు సమప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అందుకే ఈ రోజు తెలంగాణ మోడల్ దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. గత ఏడాది ఆగస్టు 8న ప్రారంభించిన భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ముగింపునిచ్చింది. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో ఘనంగా నిర్వహించిన ఈ వేడుకల్లో సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి రాష్ట్ర పోలీసుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించారు.

# కలిసొస్తే బీఆర్‌ఎస్‌కు కష్టమే!

**హైదరాబాద్, సెప్టెంబరు 1:** దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభలకు, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు! ఇది సాధ్యం కాకపోతే కనీసం పది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో కలిపి లోక్‌సభ ఎన్నికలు! కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రస్తుతం ఇదే ప్రయత్నాల్లో ఉన్న విషయం తెలిసిందే. దీంతో ఈ రెండింట్లో ఏది జరిగినా.. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలతో కలిసే వస్తాయి. మరి అప్పుడు పరిస్థితేంటి? రాష్ట్రంలో ఏ పార్టీకి నష్టం జరుగుతుంది? ఎవరికి లబ్ధి చేకూరుతుంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఈ పరిణామంతో రాష్ట్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న కారుకే బ్రేకులు పడతాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. సాధారణంగా శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారాంశాలు, స్థానిక, జాతీయ పార్టీల ప్రచారాస్త్రాలు వేర్వేరుగా ఉంటాయి. ఎన్నికలు కేవలం రాష్ట్రం వరకే పరిమితమైతే స్థానిక పార్టీలు కొంతమేర ఆధిపత్యం ప్రదర్శించే అవకాశం ఉంటుంది. కానీ, సార్వత్రిక ఎన్నికలతో కలిసి జరిగితే మాత్రం జాతీయ అంశాలు కూడా చర్చకు వస్తాయి. అప్పుడు ప్రధాన జాతీయ పార్టీలకు లబ్ధి చేకూరే అవకాశం ఉంటుంది. గతంలో జరిగిన ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలన్నీ లోక్‌సభతో కలిసే జరిగాయి. 2014లోనూ చివరిసారిగా అలాగే ఎన్నికలు నిర్వహించగా.. బీఆర్‌ఎస్‌కు 63 ఎమ్మెల్యే స్థానాలు, కాంగ్రెస్ 21, టీడీపీ 15 స్థానాలు దక్కాయి. అనంతరం 2018లో ముందస్తు అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణలో మాత్రమే జరిగాయి. దీంతో బీఆర్‌ఎస్ 88 స్థానాల్లో విజయం సాధించింది. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ 19 స్థానాలకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో ఈసారి కూడా గతంలో మాదిరిగానే రాష్ట్ర అసెంబ్లీకి వేరుగా ఎన్నికలు నవంబరులో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటోంది. అటు కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఇందుకు సిద్ధమవుతోంది. కానీ, ప్రస్తుతం జమిలి ఎన్నికలు తెరపైకి రావడం బీఆర్‌ఎస్‌కు నష్టం కలిగించే పరిణామమేనని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఖమ్మంలో గులాబీ బేజారు

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి ఖమ్మంలో పెద్ద ఎదురుదెబ్బ కానుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తుమ్మల బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేస్తే ఆ ప్రభావం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాక ఇతర జిల్లాల్లోనూ ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి స్వయంగా హైదరాబాద్‌లోని తుమ్మల నివాసానికి వెళ్లి కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తానంటూ ఇప్పటికే స్పష్టం చేసిన మాజీ మంత్రి.. అనుచరులతో మాట్లాడి త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని రేవంత్‌కు సమాధానమిచ్చారు. దీంతో ఆయన కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని తెలుస్తోంది.

**పది నియోజకవర్గాలపైనా పట్టు**

ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా పనిచేసిన ఎన్టీఆర్, చంద్రబాబు వద్ద, తెలంగాణ వచ్చాక కేసీఆర్ మంత్రివర్గంలోనూ పలు శాఖలకు తుమ్మల మంత్రిగా వ్యవహరించారు. సీనియర్ నేతగా తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపున్న ఆయన మంత్రిగా అభివృద్ధికి కృషి చేశారన్న పేరుతెచ్చుకున్నారు. అంతేగాక.. మూడు వేర్వేరు నియోజకవర్గాలైన సత్తుపల్లి, ఖమ్మం, పాలేరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాలపైనా పట్టుంది. కాగా, తుమ్మల బీఆర్‌ఎస్‌ను వీడి.. అందులోనూ ఖమ్మంలో చెక్కుచెదరని ఓటు బ్యాంకున్న కాంగ్రెస్‌లోకి వెళ్తే, రాబోయే ఎన్నికల్లో గులా బీ పార్టీకి కోలుకోలేనంత నష్టమనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే మాజీ ఎంపీ పొంగులేటితో పాటు ఆయన వర్గం కాంగ్రెస్‌లోకి వెళ్లింది. జిల్లాలో పొంగులేటికి కాంగ్రెస్ ఓటు బ్యాంకుతో అనుబంధం ఉంటే.. తుమ్మలకు టీడీపీతో కూడిన ఓటు బ్యాంకు బలం ఉందని విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు.

**గులాబీ పార్టీని పటిష్ఠ పరిచింది ఆయనే..**

తుమ్మల బీఆర్‌ఎస్‌లో చేరకముందు ఖమ్మంలో ఆ పార్టీ నామమాత్రమే. గ్రామాల్లో అసలు పట్టు దొరకని పరిస్థితి. వాస్తవానికి 2014లో తుమ్మల టీడీపీ నుంచి పోటీ చేసి ఖమ్మంలో ఓడిపోయారు. కానీ, టీడీపీ బలం, బలగం అంతా ఆయన వైపే ఎక్కువగా ఉంది. ఇక నాటి ఎన్నికల్లో పది నియోజకవర్గాల్లో టీఆర్‌ఎస్‌కు వచ్చిన ఓట్లు కేవలం 1,55,850. ఇందులో కొత్తగూడెం నుంచి గెలిచిన జలగం వెంకట్రావుకే 50,688 ఓట్లు పడ్డాయి. టీడీపీకి మాత్రం మూడు రెట్లు అధికంగా 4,77,413 ఓట్లు వచ్చాయి. అయితే, తెలంగాణ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ఆహ్వానించడంతో 2015లో అనుచర వర్గం, నాటి టీడీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో కలిసి తుమ్మల గులాబీ కండువా కప్పుకొన్నారు. అన్ని సామాజిక వర్గాల ముఖ్య నేతలను తనతో పాటు బీఆర్‌ఎస్‌లోకి తీసుకెళ్లారు. టీడీపీ జెండాలు ఎగిరినచోటే ఊరూరా బీఆర్‌ఎస్ జెండాలు వచ్చాయి. 2016లో పాలేరు ఉప ఎన్నికలో తుమ్మల 40 వేలపైగా ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.

# టీచర్ల పదోన్నతులు, బదిలీలు షురూ!

(మొదటి పేజీ తరువాయి)

సెప్టెంబర్ 15న ఆన్‌లైన్‌లోనే ప్రధానోపాధ్యాయు ల బదిలీలు చేపడతారు. ఆ తర్వాత వరుసగా అన్ని కేటగిరీల ఉపాధ్యాయు ల బదిలీల ఆదేశాలు జారీ చేస్తారు. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఏక కాలంలో చేపడతారు. అయితే, ముందుగా హెచ్‌ఎంలను బదిలీ చేస్తారు. ఈ విధంగా అయిన ఖాళీల్లో స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతుల కల్పించి, బదిలీలు చేస్తారు. తర్వాత స్కూల్ అసిస్టెంట్లు పదోన్నతుల ద్వారా భర్తీ అయిన స్థానాల్లో సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు కల్పించి, వారిని బదిలీలు చేస్తారు. ఈ ప్రక్రియ మొత్తం అక్టోబర్ 3వ తేదీ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. అక్టోబర్ 5 నుంచి 19 వరకూ బదిలీలు, పదోన్నతులపై అభ్యంతరాలుంటే అప్పీలు చేసుకునే వెసులుబాటు కల్పించారు. సీనియారిటీ జాబితా రూపొందించేందుకు అవసరమైన మార్గదర్శకాలను విద్యాశాఖ విడుదల చేయాల్సి ఉంది.

**జనవరి షెడ్యూల్‌కు స్వల్ప మార్పులు**

ఈ ఏడాది జనవరిలో ఇచ్చిన షెడ్యూల్‌కు స్వల్ప మార్పులు చేశారు. ఒకే స్థానంలో మూడేళ్ళు పనిచేసిన వారు బదిలీకి దం ఖాస్తు చేసుకోవచ్చు. టీచర్లు గరిష్ఠంగా 8 ఏళ్ళు, హెచ్‌ఎంలు 5 ఏళ్ళు ఒకేచోట పనిచేస్తే విధిగా బదిలీ చేయాల్సి ఉంటుంది. ఈ సర్వీస్ కటాఫ్ తేదీ గతంలో ఫిబ్రవరి 1గా ఉండేది. ఇప్పుడు దీన్ని సెప్టెంబర్ 1గా నిర్ణయించారు. ఈ కారణంగా మరికొంత మంది బదిలీలకు అర్హులవుతారు. రిటైర్మెంట్‌కు 3 ఏళ్ళలోపు సర్వీస్ ఉంటే బదిలీ నుంచి మినహాయింపు ఉం టుంది. కటాఫ్ తేదీ మారడంతో ఈ విభాగంలోనూ కొత్తగా వచ్చే సర్వీస్‌ను పరిగణనలోనికి తీసుకుంటారు. ఆన్‌డ్యూటీ పొందే ఉపాధ్యాయ సంఘాల నేతలకు సీనియారిటీలో పది పాయింట్లు ఇవ్వడాన్ని కోర్టు వ్యతిరేకించింది. దీంతో ఈ ఆప్షన్ తొలగించి కొత్త సీనియారిటీ జాబితాను రూపొందించాల్సి ఉంది.

**సీనియారిటీ దగ్గరే తికమక**

ఉన్నతాధికారుల ఆదేశాల నేపథ్యంలో జిల్లా అధికారులు టీచర్ల సీనియారిటీ జాబితాను రూపొందిస్తున్నారు. దాదాపు 10 వేల మంది పదోన్నతులకు, 58 వేల మంది బదిలీలకు అర్హులని లెక్కగట్టారు. అయితే, సీనియారిటీ జాబితా రూపకల్పన చేయా లని అధికారులు ఆదేశించినా, అందుకు తగిన మార్గదర్శకాలు ఇవ్వలేదని డీఈవోలు అంటున్నారు. ఈ కారణంగా అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ల సీనియారిటీని పదోన్నతి కోసం రూపొం దించడంలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఎస్‌ఏల్లో ఫిజిక్స్, మేథ్స్.. ఇలా వివిధ సబ్జెక్టుల బోధకులు ఉంటారు. కేటగిరీ వారీగా సీనియారిటీని తీసినప్పుడు ఒకరి కన్నా ఎక్కువ మంది తేలినప్పుడు ఎవరిని మొదటి స్థానంలో ఉంచాలని, ఎవరికి హెచ్‌ఎం పదోన్నతి కల్పించాలనేది ఇబ్బందిగా ఉందని డీఈవోలు చెబుతున్నారు. హెచ్‌ఎం పోస్టులు మల్టీ జోనల్ అయినప్పుడు 14 జిల్లాల ఎస్‌ఏ సీనియారిటీని తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సందర్భంలో ఉద్యోగి చేరిన తేదీ, డీఎస్సీలో వచ్చిన మార్కులను పరిగణనలోనికి తీసుకుని సీనియారిటీ రూపొందిస్తారు. అప్పటికీ ఒకరికన్నా ఎక్కువ ఉంటే, డీఎస్సీలో ప్రతీ సబ్జెక్టులో వచ్చిన మార్కులు, జాయినింగ్ తేదీ, ఇంకా కావాలంటే పుట్టిన తేదీని పరిగణనలోనికి తీసుకోవాల్సి ఉంటుంది. వీటికి సంబంధించి మార్గదర్శకాలు వస్తే తప్ప ఇది సాధ్యం కాదని డీఈవోలు అంటున్నారు. వికలాంగుల విషయంలోనూ ఇంత వరకూ నిర్ణయం తీసుకోలేదు. 40 శాతం అంగవైకల్యాన్ని పరిగణనలోనికి తీసుకోవాలని కోర్టు తెలిపింది. గత షెడ్యూల్‌లో 70 శాతం వైకల్యాన్ని అర్హతగా పేర్కొన్నారు.

# జమిలి ఎన్నికలకు మేము వ్యతిరేకం: నారాయణ



**న్యూఢిల్లీ:** బీజేపీ విధానాలు దేశాన్ని ముక్కలు చేసేలా ఉన్నాయని సీపీఐ జాతీయ కార్యదర్శి నారా యణ విమర్శించారు. జమి లి ఎన్నికలకు తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ విషయంలో అవసరమైతే బీజేపీ అంతర్గత కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా తో మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ముందస్తుకు వెళ్తే ఇంటికే పోతుందని జోస్యం చెప్పారు. దేశ ప్రజల దృష్టి మరల్చే రాజకీయాలు చేయడంలో ప్రధాని మోదీ ఘనుడని విమర్శించారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు లీకులు ఇచ్చారని మండి పడ్డారు. జమిలి ఎన్నికలపై చర్చ జరపకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకో వాలని చూస్తున్నా రని.. ఏ ప్రక్రియ అయినా నిబంధనలను అనుస రించి నిర్వహిం చాలని సూచించారు. ఇండియా కూటమి అంటే బీజేపీ భయపడుతోందని ఎద్దేవా చేశారు. ఇండియా కూటమి బలపడే కంటే ముందుగానే జమిలి ఎన్నికలతో బీజేపీ బయటపడాలని చూస్తోందని ఆరోపించారు.

# ఆ పోలీసుల పేర్లను రాసి పెట్టండి..

### బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

### పోలీసులు బీజేపీ శ్రేణులను వేధిస్తున్నారని ఆగ్రహం

### ఖబడ్దార్ కేసీఆర్..నిన్ను ఇంటికి పంపించడం ఖాయమని హెచ్చరిక

**హైదరాబాద్:** రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ అధికార పార్టీ కనుసన్నల్లో నడుస్తోందని, బీజేపీ నేతలను అన్యాయంగా, అక్రమంగా అరెస్ట్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తోందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆరోపించారు. గులాబీ కండువాలు కప్పుకున్న కార్యకర్తల మాదిరిగా కొందరు పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా తమపై కక్ష సాధింపునకు పాల్పడుతున్న పోలీసు అధికారుల పేర్లను బీజేపీ కార్యకర్తలు రాసిపెట్టుకోవాలని కోరారు. 'వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే.. అతి చేసిన పోలీసుల రుణం ఏ మాత్రం ఉంచుకోకుండా వారి సంగతి చూద్దాం..వారి లెక్కలు సరిచేద్దాం' అని ఆమె వ్యాఖ్యానించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో అరుణ మీడియాతో మాట్లాడారు. 'సీఎం కేసీఆర్‌కు ఎందుకింత భయం? అరెస్టులతో భయపెట్టాలని చూస్తున్నారా? మీ బెదిరింపులకు బీజేపీ భయపడదు. గత ఎన్నికల్లోనూ పోలీసులతోనే గెలిచామని, రాబోయే ఎన్నికల్లో కూడా గెలుస్తామనే అహంకారంతో ఉన్న మిమ్మల్ని భరించే ప్రసక్తే లేదు.. ఖబడ్దార్ కేసీఆర్.. నిన్ను ఇంటికి పంపేందుకు రాష్ట్ర ప్రజలు రోజులు లెక్క పెడుతున్నారు" అని ఆమె వ్యాఖ్యానించారు.

## నన్ను ఎమ్మెల్యేగా గుర్తించండి..

### శాసనసభా కార్యదర్శి, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి డీకే అరుణ వినతి

**హైదరాబాద్:** తనను గద్వాల ఎమ్మెల్యేగా ప్రకటిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును అమ లు చేయాలని శాసనసభా కార్యదర్శి, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో)లకు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ విజ్ఞప్తి చేశారు. శుక్ర వారం బీజేపీ ఎమ్మెల్యే ఎం.రఘునందన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు, జీహెచ్ ఎంసీ మాజీ మేయర్ బండా కార్తీక రెడ్డిలతో కలిసి అరుణ కోర్టు ఉత్తర్వు కాపీలతో అసెంబ్లీకి వచ్చారు. ఆ సమయంలో అసెంబ్లీ కార్యదర్శి అందుబాటులో లేకపోవ డంతో జాయింట్ సెక్రటరీకి కోర్టు ఉత్తర్వులు అందజేసి అవి అందినట్టుగా అక్‌నాలెడ్జ్‌మెంట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. హైకోర్టు ఇచ్చిన సర్టిఫైడ్ ఆదేశాల ప్రతిని సమర్పించేందుకు స్పీకర్‌కు ఫోన్ చేయగా ఆయన స్పందించలేదని చెప్పారు. దీంతో అసెంబ్లీ కార్యదర్శికి ఆ ప్రతిని అందజేసేందుకు రాగా, ప్రతిరోజూ కార్యాలయంలో అందుబా టులో ఉండే ఆయన ఆఫీసుకు రాక పోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు.

# ఓటమి భయంతోనే బీజేపీ జమిలి ఆలోచనలు

### మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్:** ఓటమి భయంతోనే కేంద్రంలోని బీజేపీ జమిలి ఎన్నికల ఆలోచనలు చేస్తోందని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలుపు తమదేనని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. తాజా సర్వేల్లో దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా బీజేపీ గెలిచే అవకాశా ల్లేవని పేర్కొ న్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లపంపిణీకి సంబంధించి జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జమిలి ఎన్నికలకు సంబంధించి విలే కరులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ, ఉన్నట్లుండి వేవ్ మార్చితే ఫలితాలు మారతాయని భ్రమ పడుతోందన్నారు. ఎన్నికలు ఎప్పుడైనా కేసీఆర్ సర్కార్ సిద్ధంగానే ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే 115 మంది అభ్యర్థులను నియమించిన పార్టీ తమదన్నారు. త్వర లో జరుగనున్న పార్లమెంట్ సమావేశాల్లోనే 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'బిల్లు పెడతారనే ప్రచారం జరుగు తోందన్నారు. దేశంలో మోదీ క్రేజ్ పడిపోయిందని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఓడిపోతుందనే నివేదికలు ఆ పార్టీ వద్ద ఉన్నాయని చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంట్ రెంటికీ కలిపి ఎన్నికలు పెడితే తమకేమైనా లాభం కలుగుతుందనే యోచనలో బీజేపీ ఉందన్నారు. జమిలి ఎన్నికలంటే దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలను రద్దుచేసి ఎన్నికలకు వెళ్లాలని అభిప్రాయపడ్డారు. నిర్ణీత షెడ్యూలు మేరకే ఎన్నికలు నిర్వహించాల్సిందిగా తాము ఈసీని కోరతామన్నారు. త్వరలో జరగబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీకి ఓటమి భయం పట్టుకుందన్నారు.

# ముందస్తుకు వెళ్లే ఆలోచనే లేదు

### విపక్షాలకు ఎన్నికల జ్వరం పట్టుకుంది

### సెప్టెంబర్ 16న తెలంగాణలో జిల్లా, మండలస్థాయిల్లో బైక్ ర్యాలీలు

### బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా.కె.లక్ష్మణ్

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వానికి ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచనే లేదని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా.కె.లక్ష్మణ్ స్పష్టం చేశారు. దేశంలో ఎన్నికలు ఎప్పు డొచ్చినా..ఎదుర్కొనేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు. విపక్షాలకు ముందస్తు ఎన్నికల జ్వరం పట్టుకుందని, ఇండియా కూటమి ఒక మిధ్య అని వ్యాఖ్యానిం చారు. జమిలి ఎన్నికలతో ప్రజాధనం వృథా అయ్యే అవకాశం తగ్గుతుందని.. అందుకే జమిలి ఎన్నికలు నిర్వహించాలనేది ప్రధాని ఆలోచన అని వివరించారు. దీనికి సంబంధించిన న్యాయపరమైన అడ్డంకులను తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని లక్ష్మణ్ తెలిపారు.

# వర్సిటీ సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఏ ఆవిర్భావం

## అధ్యక్షుడిగా ప్రొఫెసర్ గడ్డం మల్లేశం ఏకగ్రీవ ఎన్నిక



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు తెలంగాణ స్టేట్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ (టీఎసయూటీఏ) ఆవిర్భవించింది. టీఎస్ యూటీఏ అధ్యక్షుడిగా ఓయూకు చెందిన ప్రొఫెసర్ గడ్డం మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు చెందిన అధ్యాపకులు శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు వర్సిటీల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. దీని కోసం టీఎస్ యూటీఏ పేరిట కొత్త సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. వర్సిటీలకు రావాల్సిన బ్లాక్ గ్రాంట్లు, బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు, అధ్యాపకుల పదవీ విరమణ వయసు పెంపు తదితర అంశాలపై లోతుగా చర్చించారు. అనంతరం టీఎస్ యూటీఏ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ప్రొఫెసర్ శ్రీనివాస్, ముఖ్య సలహాదారుగా ప్రొఫెసర్ మల్లికార్జున్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ విద్యాసాగర్ (అగ్రికల్చర్ యూనివర్సిటీ), ప్రొఫెసర్ గుంటి రవీందర్ (అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ), డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు (ఓయూ), డాక్టర్ వనజ ఉదయ్ (పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ), డాక్టర్ ఎ. పున్నయ్య (తెలంగాణయూనివర్సిటీ), డాక్టర్ హరికాంత్ (శాతవాహనయూనివర్సిటీ), డాక్టర్ శ్రీపతిరావు (పాలమూరు యూనివర్సిటీ), డాక్టర్ సైదానాయక్ (జేఎన్టీయూ), ప్రొఫెసర్ సరస్వతమ్మ (తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం), డాక్టర్ సబీనా ఆర్నాల్డ్ (మహాత్మాగాంధీ యూనివర్సిటీ), కోశాధికారిగా డాక్టర్ ఎన్.నర్సింలు ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులు, ఈసీ సభ్యులుగా అన్ని యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రొఫెసర్ మల్లేశం మాట్లాడుతూ వర్సిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. వాటి పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



## పసుపు కుంకుమ కార్యక్రమం నిర్వహించిన బీజేపీ నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 1 (వాయిస్ టుడే): యూసుఫ్ గూడా మహబూబ్ ఫంక్షన్ హాల్ లోని జూటూరు కీర్తి రెడ్డి మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో పవిత్రమైన శ్రావణ మాస మూడవ శుక్రవారం రోజున, శ్రీ లక్ష్మి కటాక్షాలతో ప్రజలందరూ బాగుండాలని కోరుతూ నేడు శ్రీ మంగళ గౌరీ, వరలక్ష్మి వ్రతము, పసుపు–కుంకుమ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 500 మంది మహిళల తో కలిసి పాల్గొనడం జరిగింది అనంతరం వారికీ పసుపు కుంకుమ తో చీరల పంపిణి చేసారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థులు వర్సిటీ అభివృద్ధి కోసం కృషి చేయాలి: ప్రొఫెసర్ సురేస్ కుమార



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): పూర్వ విద్యార్థులు వర్సిటీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ ఇ. సురేశ్కుమార్ పిలుపునిచ్చారు. ఇపురీ పూర్వ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. వారినందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు పూర్వ విద్యార్థుల సంఘం (ఇఫ్లూట్స్)ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్లూట్స్ కేవలం ఇఫూ పూర్వ విద్యార్థుల సంఘంగా మాత్రమే కాకుండా ఇఫ్లూ గత రూపాలైన సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ (సీఐఈ), సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ (సీఫెల్) పూర్వ విద్యార్థులు సైతం ఇఫూట్స్లో చేరవచ్చని వివరించారు. వర్సిటీ కీర్తిపతాకాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు ఇఫ్లూట్స్ క్రియాశీల పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్సిటీకి సంబంధించి విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ వంటి వాటిలో పూర్వ విద్యార్థులు సహకరించాలని కోరారు. ఇఫూట్స్లో పూర్వ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో చేరేందుకు ఈ నెల 30వ తేదీ వరకు ఉచిత రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ పూర్వ విద్యార్థులు ఇఫ్లూ గురించి రాసిన వ్యాసాలతో కూడిన ఫ్రమ్ సీఐఈ టు ఇఫ్లూ సమ్ రెమినిసెన్సెస్ (1958 టు 2023)’ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎస్. మోహన్రాజ్, ప్రొఫెసర్ శ్రీష్ చౌదరి, ఇఫ్లూట్స్ అధ్యక్షుడు ప్రొఫెసర్ శాంసన్, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ హరిప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## రూ.2 కోట్ల 70 లక్షల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్పల్లి, సెప్టెంబర్ 01(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ డివిజన్ లో ఇటీవల నిర్వహించిన పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన పనులకు రూ.2 కోట్ల 70 లక్షల నిధులు కేటాయించి చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం పాండురంగ నగర్ లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ డివిజన్ లో పాదయాత్ర చేసినప్పుడు తన దృష్టికి వచ్చిన సమస్యలలో అత్యవసరమైన పనులకు నేడు శంఖుస్థాపన చేశామని, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ తొమ్మిది ఏళ్ళ కాలంలో నియోజకవర్గంలో మౌళిక సదుపాయాల కల్పన కోసం పెద్ద పీట వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీ.హెచ్ సత్యనారాయణ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నాగుల సత్యం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఉదయ్, మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సీతారామయ్య, మాజీద్, జోసెఫ్, బోడ నర్సింగ్, వంజరి వెంకటేష్, చక్రపాణి, రవీందర్, శ్రీనివాస్ , కండోదర్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి అర్హులైన పేదలకు సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నాం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, సెప్టెంబర్ 01(వాయిస్ టుడే) కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని అల్లాపూర్ డివిజన్ పరిధిలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ సభిహా గౌసుద్దిన్ అధ్వర్యంలో 25 వ రోజు పాదయాత్ర నిర్వహించారు. సబ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ లో పాదయాత్రలో భాగంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఎమ్మెల్యే కృష్ణారావు ముందుకు సాగారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలలో అల్లాపుర్ డివిజన్ రూపురేఖలు మార్చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, నియోజక వర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికీ విడుతల వారీగా డబుల్ బెడ్ రూములు అందిస్తామని తెలిపారు. నేటి నుండి నియోజకవ ర్గంలో 500 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూంలు అందిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతా యని చెప్పారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు నీరాజనం పలుకుతున్నారని సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ భక్తిని పెంపొందించడానికే మట్టి సేకరణ కార్యక్రమం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 01(వాయిస్ టుడే): మేరా మట్టి – మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి మట్టి సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దివినాయక, శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మట్టి సేకరణ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ఆర్మీ జవాన్ భాస్కర్ చేత మట్టి సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరా మట్టి – మేరా దేశ్ కార్యక్రమంతో దేశ భక్తి పెరుగుతుందని, అమరుల పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ దేశం పట్ల గౌరవం, భక్తి కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ పులిగోల్ల శ్రీలక్ష్మి, ఒబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పులిగోల్ల, శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయకు మార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొంత హరికృష్ణ, ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ, బీజేపీ సీనియర్ నాయకులు శంకర్ గంగపుత్ర, తదితరులు పాల్గొన్నారు.



## ఒక సామాన్య వ్యక్తిగా మమేకమై అందరితో కలిసి టిఫిన్ చేసిన మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్ 01 (వాయిస్ టుడే): నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం ఏజెండగా ఉదయం నుండి రాత్రి వరకు సామాన్య జనాలతో మమేకమై వివిధ కార్యక్రమాలలో పాల్గొని 75 స్వతంత్ర నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం ఏజెండగా ఉదయం నుండి రాత్రి వరకు సామాన్య జనాలతో మమేకమై వివిధ కార్యక్రమాలలో పాల్గొని 75 స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలో ముఖ్యమంత్రి కెసిఆర్తో పాల్గొనుటకు బయలుదేరిన సందర్భంగా సమయాభావం ఉండటంతో మేడిపల్లిలోని శ్రీ రాఘవేంద్ర హెూటల్ నందు ఒక సామాన్యుడిగా అందరితో కలిసి టిఫిన్ చేస్తున్న కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, తనతో పాటు పిర్జాదిగూడ మేయర్ జక్కా వెంకటరెడ్డి, మరియు బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి ఉన్నారు.



## మోసపూరిత బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారు: నోముల ప్రకాష్ రావు

సికింద్రబాద్,తార్నాకా: సెప్టెంబర్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి)లి రానున్న ఎన్నికల్లో సికింద్రాబాద్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పార్టీ సీనియర్ నాయకులు నోముల ప్రకాష్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ స్థానిక సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మెట్టుగూడా తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నోముల ప్రకాష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తుందన్నారు. తెలంగాణ అమరుల ఆకాంక్ష నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. మోసపూరిత బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు. కార్యక్రమంలో రవీంద్ర కుమార్, అమర్, లింగం, పృథ్వీరాజ్, సాయన్న, అరుణ్, భారతి, రాజ్యలక్ష్మి, ఆనంద్, రవి, నందు, బీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్కు రాఖీ కట్టిన పి.రూప



రాజేంద్రనగర్ సెప్టెంబర్ 1( వాయిస్ టుడే) సంప్రదాయ ఔన్నత్యానికి ప్రతీక రాఖీ పౌర్ణమి సోదర సోదరీ మణుల ప్రేమకు ప్రతిరూపంగా, కుల మతాలకు అతీతంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సంధర్భంగా రాఖీ కట్టడానికి రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ హాట్రిక్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ నివాసానికి వచ్చిన మణికొండ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పి రూప ఆనందోత్సాహాలు జరుపుకున్న . రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను రాఖీ పండుగ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసారు.

## డా.జహీదా బేగంను వరించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి): డాక్టర్ జహీదా బేగం ను అభినందించిన ఉస్మానియా వీసీ రవీందర్,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సవిన్ సోడా. ప్రతి వ్యక్తికి ఒక్కో రంగంలో ప్రావీణ్యం ఉంటుందని తాము ఎంచుకున్న రంగంలో మెలకువలు సంపాదిస్తూ ముందడుగు వేస్తారనీ అరుదుగా కనిపించే మరికొందరు వ్యక్తులు తాము ఎంచుకున్న రంగంలో రాణిస్తూనే ఇతర రంగాలపై పట్టు సాధిస్తూ విజయ బావుటా ఎగురవేస్తారని ఈ కోవకు చెందిన వారే హయత్ నగర్ కు చెందిన డా.జహీదా బేగం. హయత్నగర్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగాధికారిణిగా తన వృత్తిని కొనసాగిస్తూనే ఎన్.ఎస్.ఎస్ అధికారినిగా రాచకొండ కమిషనరేట్ మార్గదర్శక్గా కొనసాగుతూనే మరో ప్రక్క సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పలు సేవా కార్యక్రమాల ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న ఆమెకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో అరుదైన చోటు లభించింది. ప్రపంచ అతిపెద్ద గ్రంథంలో ఎడిటర్గా 200 ఆర్టికల్స్ షీ ఫర్ హర్ సెల్ఫ్ పుస్తక రచయితగా ప్రపంచ అతిపెద్ద గ్రంథంలో భాగస్వాములైన డా. జహీదా బేగం అందుకుగాను ఆగస్టు 28న చెన్నైలోని హెూటల్ తురియాలో నిర్వహించిన కార్యక్రమంలో దేశం గర్వించేలా శత్రువు సైతం కీర్తించేలా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నిర్వాహకుల చేతుల మీదుగా ప్రత్యేక ప్రశంసా పత్రము మరియు గిన్నిస్ రికార్డు అధికారిక సర్టిఫికెట్ అందుకున్నారు డా.జహీదా బేగం. అందరి మహిళలు లాగా కాకుండా నీకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని నిన్ను నీవు శిల్పంగా మార్చుకుని అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని తన తండ్రి నూరిపోసిన మాటలను నిత్యం మదిలో స్మరించుకుంటూ ఆ దిశగా అడుగులేస్తూ తన తండ్రి చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన ధన్యజీవి డాక్టర్. జహీదాబేగం. ఎన్నో కష్టనష్టాలకోర్చి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించడం దేశానికి తమ తమ విశ్వవిద్యాలయానికి గర్వకారణమని అభినందనలు తెలియజేశారు.

## మంత్రి తలసానిని కలిసిన గోషామహల్ బిఆర్ఎస్ నాయకుడు ఎమ్ ఆనంద్ కుమార్ గౌడ్



గోషామహల్ : సెప్టెంబర్ 1 ( వాయిస్ టుడే ) మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ని గోషామహల్ బిఆర్ఎస్ నాయకుడు ఎమ్ ఆనంద్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని కొన్ని సమస్యలను మంత్రి దృష్టికి ఆనంద్ కుమార్ గౌడ్ తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి ఎట్టి పరిస్థితుల్లో చేయిస్తానని హామీ ఇచ్చారు. మంత్రికి గోషామహల్ నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా కూడా కాదనకుండా , అధికారులకు ఫోన్లు చేసి చేయిస్తున్నారని ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. ఇటీవల సుబాన్ పురా , చుడిబజార్ , భారదారి , అలియా మజీద్ వద్ద అభివృద్ధి పనులు , 300 మందికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు చేస్తున్నారని ఆనంద్ కుమార్ అన్నారు. ఈరోజు దుల్ పెట్ లో ఉన్న సమస్యలపై మంత్రి గారిని కలిసినట్లు వివరించారు. త్వరలో చేయిస్తానని మంత్రి గారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎవరు పని చేస్తున్నారో గ్రహించాలని సూచించారు . ఎన్నికల సమయంలో పని చేసే వారికే పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 2 సెప్టెంబరు, 2023

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా ముదం శంకర్ పటేల్



కామారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్1,) కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని సీతారాంపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా ముదాం శంకర్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం గ్రామంలోని సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘ సభ్యులందరూ శంకర్ పటేల్ ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఆకుల సిద్ధ రాములు ప్రధాన కార్యదర్శిగా ముదాం సిద్ధ రాములు కోశాధికారిగా ముధం నాగయ్యలు ఎన్నికయ్యారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ముదాం శంకర్ పటేల్ ను మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముదాం గంగయ్య తోపాటు సంఘం ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు.

## సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు: కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 01 (వాయిస్ టు డే ) 18 ఏండ్లు నిండే యువతీ యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ ప్రియాంక సూచించారు. సెప్టెంబర్ 2, 3వ తేదీలు శని, ఆదివారాల్లో నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపులల్లో ప్రతి ఓటరు తన ఓటును పరిశీలన చేసుకోవాలని ఆమె కోరారు. తప్పులు లేని పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనలో బాగంగా ఈ ప్రత్యేక క్యాంపులలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రత్యేక శిబిరాలు నిర్వహణ రోజుల్లో జిల్లా లోని 1095 పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6, సవరణలు, మార్పులు చేర్పులకు ఫారం 8, తొలగింపుకు ఫారం 7 ను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఫారం 6,7 మరియు 8 ఫారాలు అన్ని పోలింగ్ కేంద్రాలలో బి ఎల్ ఓ ల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. క్యాంపుల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లకు అవగాహన కల్పించాలని చెప్పారు.

## డాక్టరమ్మగా గిరి బిడ్డ...!

### భద్రాచలం గిరిజన గురుకుల బాలికకు ఎంబిబిఎస్ సీట్



భద్రాచలం, సెప్టెంబర్ 01(వాయిస్ టుడే) పేదింటి గిరి బిడ్డ డాక్టరమ్మ కాబోతోంది. సాధన చేస్తే సాధించలేనిది ఏదీ లేదు అన్న సూక్తికి ఈ బాలిక నిలువుటద్దం. ఎంబీబీఎస్ సీటు సాధించి భళా అనిపించింది... ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, ముచ్చర్ల గ్రామానికి చెందిన కొట్టం వెంకన్న కుమార్తె కొట్టెం కుసుమాంజలి. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ బైపీసీ కోర్స్ చదివింది. ఇంటర్లో 1000 మార్కులకు గాను 891 మార్కులు సాధించి ఇంటర్లో తన సత్తా చాటిన ఈ విద్యార్థిని డాక్టరు అవ్వాలన్నదే తన ఏకైక లక్ష్యంగా పెట్టుకొని 2023 నీట్ పరీక్షలకు హాజరైంది. ఈ పరీక్షలో 90.19 మార్కులు కైవసం చేసుకుని కాలోజీ నారాయణరావు యూనివర్సిటీ పరిధిలోని చల్మడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కరీంనగర్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ పొందింది. దుమ్ముగూడెం మండలం కొర్సా లక్ష్మి తో పాటు, అనేకమంది భద్రాచలం గిరిజన గురుకులం కు చెందిన ఆడపిల్లలు ఐఐటి, ఎన్ఐటి సీట్లు సాధించి ఇప్పటికే తమ ప్రతిభ పాటవాలు చాటగా, తాజాగా భద్రాచలం గిరిజన గురుకులం కళాశాలలో బైపిసి గ్రూపు చదివిన కొట్టెం కుసుమాంజలి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీ ప్రతీక్ జైన్ గారు, భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్, ఇన్చార్జ్ ఆర్ సి ఓ శ్రీ డేవిడ్ రాజ్ గారు ఎంతగానో ప్రశంసించారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం దేవదాసు, స్టాఫ్, విద్యార్థినిలు ఈ బాలికను అభినందించారు





## భద్రాద్రి డాక్టర్ క్రాంతి కుమార్‌కి అరుదైన గౌరవం

### అమెరికాలో జరిగే సెమినార్ కి ప్రత్యేక ఆహ్వానం

భద్రాచలం, సెప్టెంబర్ 01 (వాయిస్ టు డే) భద్రాచలం పట్టణం కు చెందిన డాక్టర్ క్రాంతి కుమార్ కు అరుదైన గౌరవం దక్కింది. అక్టోబర్ నెలలో అమెరికాలో జరిగే కార్డియాక్ సెమినార్ కి ప్రత్యేక ఆహ్వానం అందింది. వివరాలకు వెళ్తే భద్రాచలం లోని ప్రముఖ వ్యాపార, రాజకీయ వేత్త, సంఘ సేవకులు గేదెల శివశంకర్ రావు, ప్రభావతి (మాజీ జడ్పీటీసీ ) దంపతుల కుమారుడైన డాక్టర్ క్రాంతి కుమార్ కేరళ రాష్ట్రంలోని అమృత మెడికల్ కాలేజీలో కార్డియాక్ (డి ఎమ్)ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఈ నేపథ్యంలో గుండెకి సంబంధించిన అనేక అంశాలపై వివిధ ప్రాంతాలలో వివిధ మెడికల్ క్యాంపస్ ల్లో జరిగే సెమినార్ లో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యం లో అక్టోబర్ నెల చివరలో అమెరికాలోని కాలిఫోర్నియా లో జరిగే సెమినార్ కి ప్రత్యేక ఆహ్వానం అందుకున్నారు. అరుదైన గౌరవాన్ని దక్కించుకున్న డాక్టర్ క్రాంతి కుమార్ ని పట్టణ ప్రముఖులు తోటి వైద్యులు అభినందిస్తున్నారు. గతంలో డాక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏజెన్సీ ప్రజలకు అనేక సందర్భాలలో ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి పేదలకు వైద్యం అందించిన విషయం తెలిసిందే !అంచెలు అంచెలుగా ఎదుగుతున్న క్రాంతి కుమార్ మరెన్నో విజయాలను అందిపుచ్చుకోవాలని భద్రాచలం వాస్తవ్యులు కోరుతున్నారు.

# గడపగడపకి సంక్షేమ పథకాలు గడప ముందు అభివృద్ధి కార్యక్రమాలు: దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ (వాయిస్ టు డే) వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 11 మరియు 29 వ డివిజన్లలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన మరియు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్ తో పాటు పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్.

ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ 2009లో శాసనసభ్యుడి గా గెలిపించిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని, టికెట్ ఇచ్చింది కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల ఆశయాలకు అనుకూలంగా పనిచేశానన్నారు. 2009 కంటే ముందు కార్పొరేటర్ గా ఉన్నప్పుడు నా డివిజన్ కు 50,000 నిధులు తీసుకురానటువంటి పరిస్థితి అని, 2009లో కూడా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఐదు లక్షలు కూడా తీసుకురానటువంటి పరిస్థితి అని తెలంగాణ వచ్చిన తరువాత ఒక్కొక్క డివిజన్ కు 50 కోట్ల నిధులతో అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియని కొత్త కొత్త కాలనీలు కొత్త కొత్త సమస్యలు ఉంటాయని అన్నిటిని అధిగమించి పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. కష్టకాలంలో మరియు ఎల్లపుడూ ప్రజల మధ్యలో ఉండేది బిఆర్ఎస్ శ్రేణులు, గులాబీ కార్యకర్తలని అన్నారు. 40 ఏళ్ల క్రితం ఈ నియోజకవర్గంలో పేద వారందరికీ ప్రభుత్వ స్థలాలు, శిఖం భూములు, చెరువు శిఖాలు,దేవాలయాల భూములలో కమ్యూనిస్టులు గుడిసెలు వేయించే వాళ్ళని, ప్రస్తుతం ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆత్మగౌరవంతో ఆ గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. మేము ఎవరిని కూడా విస్మరించలేదని, భద్రకాళి చెరువుకు మత్తడి పడితే అక్కడ ఉన్నటువంటి ప్రజలకు తప్పుడు సమాచారం సోషల్ మీడియా ద్వారా ఇచ్చి భయభ్రాంతులకు గురి చేసినటువంటి సోషల్ మీడియా నాయకులకు తీవ్రంగా హెచ్చరించారు. కేంద్రం నుండి పైసా తీసుకురానటువంటి వారు ఇక్కడ అనేక అకృత్యాలకు పాల్పడుతున్నారని నా సహనాన్ని పరీక్షించవద్దని అన్నారు.కరోనా విపత్కర పరిస్థితుల్లో ఇలాంటి సోషల్ మీడియా, పేపర్ టైగర్స్ ఎటుపోయారని అన్నారు.నియోజకవర్గంలో ఉన్నటువంటి 46వేల కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉన్నానన్నారు. అప్పుడు జాడ పత్తా లేని ప్రతిపక్ష నాయకులు ఎన్నికల సమయం దగ్గరికి వచ్చే వరకు ప్రజల్లో ఆగం చేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా కూడా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. ఈ నియోజకవర్గంలోని 11, 29వ డివిజన్ల లో 61 కోట్ల 48 లక్షల పనులు జరిగాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది అన్నారు. ఇటీవల కురిసినటువంటి భారీ వర్షాలకు సైతం పురపాలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు 250 కోట్ల అభివృద్ధి నిధులు ఇచ్చి పట్టణాన్ని ఆదుకున్నాడని అన్నారు. అనంతరం కళ్యాణ్ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది..

ఈ కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ,మేయర్ గుండు సుధారాణి , GWMC కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్ , కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ , లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్ ,మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి , కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు..



## వరద ముంపుకు గురికాకుండా ఎమ్మెల్యే నరేందర్ చర్యలు

వరంగల్ జిల్లా బ్యూరో (వాయిస్ టుడే): వరంగల్ వరద ముంపుకు గురికాకుండా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఇప్పటికే చర్యలు చేపట్టి శివనగర్ లో అండర్ గ్రౌండ్ డక్ట్ నిర్మాణం జరిపి ముంపుకు గురికాకుండా చూసారు అందులో భాగంగా వరంగల్ పూర్తిగా ముంపుకు గురికాకుండా అండర్ గ్రౌండ్ డక్ట్ నిర్మాణం కొరకు 158కోట్లు మంజూరు చేయించిన సందర్భంగా ముంపు ప్రాంతాలైన సాయినగర్,బృందావన్,ఎన్టీయార్ సంతోషిమాత కాలనీ ప్రజలు నేడు కార్పొరేటర్ గందే కల్పన నవీన్ ఆధ్వర్యంలో శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపి బొకే ఇచ్చి శాలువతో సన్మానించారు కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు



## ఘనంగా మడెలయ్య బోనాలు

### ఖిల్లా వరంగల్ మడెలయ్య ను దర్శించుకున్న ఎమ్మెల్యే నరేందర్

ఖిలా వరంగల్ : రజకుల ఆరాధ్య దేవుడు మడెలయ్య బోనం, పండగ వేడుకలు రంగరంగ వైభవంగా నిర్వహించారు. మేకపోతులు, గొర్రె పోడేళ్ల బోనాలు, డప్పుచప్పుల్లు, డీజే సౌండ్స్ తో ఘనంగా మహిళ లు, పిల్లలు పెద్దలు అందరితో నిర్వహించారు. ఈసందర్భంగా ఆ వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరైన తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ రజక కులస్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారి ఆరాధ్య దేవుడు మడెలయ్యను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి కొబ్బరి కాయ కొట్టి, ప్రజలతో మమేకం అయ్యారు.

అనంతరం రజకులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మడెలయ్య ఆశీర్వాదం అందరిపైన ఉండాలని అన్నారు. అలాగే నగరం లో సుమారు 2కోట్ల ప్రత్యేక నిధులతో 3కేంద్రాలలో మాడ్రన్ దోభి ఘాట్స్ నిర్మిస్తున్నామని అందులో ఒకటి ఈ ఖిలా వరంగల్ గుండు చేరువు దగ్గర నిర్మిస్తామని అన్నారు.. అలాగే రజక కమ్యూనిటీ హాల్ మరియు రజక స్మశాన వాటిక అభివృద్ధి కి నిధులు మంజూరు చేసినమని త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు.. అలాగే తెలంగాణ ప్రభుత్వం రజకులకు 250 యూనిట్స్ ఉచిత కరెంట్, బీసీ బందులో రజకులకు అగ్రభాగాన అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ఈసందర్భంగా రజక కుల పెద్దలు ఎమ్మెల్యే ను శాలువాతో ఎమ్మెల్యేకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, భైరబోయిన ఉమా దామోదర్,రాతిపెల్లి సాంబమూర్తి అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు గట్టికొప్పుల నర్సయ్య, గట్టికొప్పుల బిక్షపతి లతో పాటు కుల పెద్దలు, మహిళలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మౌనం వీడి నిర్భయంగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయండి...!

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్



వరంగల్ క్రైం బ్యూరో, సెప్టెంబర్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని ఆకతాయిలతో లైంగిక వేధింపులకు గురౌవుతున్న అమ్మాయిలు, మహిళలు ఇకనైనా మౌనం వీడి నిర్భయంగా షీ టీమ్స్ వారికి ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎ.వి.రంగనాథ్ మహిళలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్ పని తీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వివరిస్తూ.. తెలంగాణ ఉమెన్ సేఫ్టీ విభాగం అధ్వర్యంలో పనిచేస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్ యువతులు, మహిళల రక్షణకై నిరంతరం శ్రమిస్తున్నారని.. ముఖ్యంగా ఆన్లైన్లో ఎక్కడైనా ఎప్పుడైనా అమ్మాయిలు, మహిళలను వేధించే ఆకతాయిల పట్ల వరంగల్ షీ టీమ్స్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తునే.. చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారని, షీ టీమ్స్ పనితీరుపై మహిళలకు మరింత నమ్మకం పెరగడంతో ఆకతాయిలపై మహిళలు, యువతులు చేస్తున్న ఫిర్యాదుల సంఖ్య ఘనసీయంగా పెరిగిందని. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ సంవత్సరంలో జనవరి మాసం నుండి ఆగస్టు 31 తేది వరకు 208 ఫిర్యాదులు అందగా.. విచారణ అనంతరం 21 మంది పోకిరీలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి 134 మంది అరెస్టు చేయగా, 105 మందిపై పెట్టీ కేసులు నమోదు కాగా, 82 మందికి షీ టీం కార్యాలయములో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. గడిచిన ఆగస్టు మాసంలో 25 ఫిర్యాదులు రాగా, ఇద్దరిపై క్రిమినల్ కేసులు, 15 మంది పెట్టీ కేసులు, మరో 8 మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. షీ టీమ్స్ పై మరింత అవగాహన కల్పించేందుకుగాను రైల్వే స్టేషన్, బస్టాండ్, ఆలయాలు, పబ్లిక్ గార్డెన్స్, పాఠాశాలలు, కళాశాలలు, షాపింగ్ మాళ్ళ వద్ద షీ టీమ్స్ అధ్వర్యంలో మహిళల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయి. ఈ సంవత్సవం ఇప్పటి వరకు 134పైగా అవగాహన సదస్సులు ఎర్పాటు చేయబడ్డాయి. అలాగే ప్రత్యేక పోస్టర్లు, బ్యానర్లను కూడా రూపోందించడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలు, అమ్మాయిల భద్రత కోసం వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లో షీ టీం బృందాలు పనిచేస్తున్నాయని, ఇన్స్పెక్టర్ నేతృత్వంలో ఒక మహిళతో సహ ముగ్గురు ఎస్.ఐ.లు, ఒక ఎ.ఎస్.ఐ, నలుగురు హెడ్ కానిస్టేబుళ్ళు, ఐదుగురు కానిస్టేబుల్లు, ఇద్దరు మహిళా కానిస్టేబుళ్ళతో పాటు ఒక మహిళా హెూంగార్డు పని చేస్తారన్నారు. ఇకపై ఎవరైన ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని లేక సామాజిక మాధ్యమాల్లో ద్వారా కాని మహిళలు, యువతులు లైంగిక వేధింపులకు గురయ్యే సమయంలో తక్షణమే షీ టీమ్స్ నంబర్లు 8712685142, 8712685270 లేదా డయల్ 100 ఫోన్ చేసి సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.



## ఎస్సైగా ఉద్యోగం సాధించిన రెడపంగు అశోక్‌కు సన్మానం చేసిన వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య

మునగాల 01 సెప్టెంబర్ (వాయిస్ టుడే): మునగాల మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో శుక్రవారం ఆర్ ఎస్ ఐ గా ఉద్యోగం సందించిన మఠంపల్లి మండలం పెదవీడు గ్రామానికి చెందిన రేడపంగు అశోకు ని వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడువాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి చిన్న రామయ్య ముత్యాలమ్మ మనవాడు రేడపంగు అశోక్ నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి మొదటి ప్రయత్నంలోనే ఎస్సై ఉద్యోగం సాధించటం గర్వకారణమని వారన్నారు ఇట్టి కార్యక్రమంలో తాడువాయి మాజీ సర్పంచ్ మాలోత్ లోక్య నాయక్ మాతంగి వెంకటేశ్వర్లు జిల్లేపల్లి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు కోట పాపయ్య జిల్లేపల్లి బాలకృష్ణ కోట పెద వెంకన్న కిరణ్ వెంకటేష్ జ్యోతిబాసు పవన్ రవి మాతంగి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 6న తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగే జయప్రదం చేయండి

సూర్యాపేట: సెప్టెంబర్ 1(వాయిస్ టుడే ప్రతినిధి). నూతనకల్, మద్దిరాల మండలాల్లోని జన్నారెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి భూస్వాముల వద్ద కొనుగోలు చేసిన భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 6న నూతనకల్ తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లు నాగార్జున రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మురగండ్ల లక్ష్మయ్య,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సెప్టెంబర్ 6న జరిగే మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీలింగ్ యాక్ట్ పూర్వం జన్నారెడ్డి భూస్వాముల పట్టా భూములు తాతలు, తండ్రులు నాడు కొనుగోలు చేసి నేటి వరకు కాస్తు,కబ్జాలలో ఉండి సేద్యం చేసుకుంటున్నా రైతులకు నేటి వరకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదన్నారు. ఈ భూములను కొనుగోలు చేసుకున్న రైతులు అత్యధికులు ఎస్సీ,ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద రైతులు ఉన్నారన్నారు. రైతులందరికీ కలిసి కోర్టుకు వెళ్లడం



మూలంగా అర్హులను గుర్తించి పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలని కోర్టు చెప్పినప్పటికీ రెవిన్యూ అధికారులు నేటికీ పట్టా పాసు పుస్తకాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ఎవరిస్తూ వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకాలం నుండి రైతులకు పట్టా పాస్ పుస్తకం ఇవ్వకపోవడం మూలంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే జన్నారెడ్డి భూస్వాముల వద్ద కొనుగోలు చేసిన రైతులందరికీ పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు , తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు తోట్ల ప్రభాకర్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చిన్న ఫంగ నరసయ్య, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ములకలపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి కార్యకర్తలకు ఎంపీ పిలుపు

కోదాడ ,సెప్టెంబర్1 (వాయిస్ టుడే ప్రతినిధి): శుక్రవారం ఎంపీ కెప్టెన్ ఉత్తమ్ తన నియోజకవర్గంలో బ్లాక్ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశాలను నిర్వహించారు. అన్ని మండలాలు/గ్రామాల్లో ఓటర్ల జాబితా చేర్పులు/తొలగింపులు రేపు రాత్రిలోగా పూర్తి చేసి బూత్ ల వారీగా నివేదికలను పార్టీ కార్యాలయంలో అంద చేయాలన్నారు. ప్రతి 100 మంది ఓటర్ల నుండి ఒక ఓటరును సమన్వయకర్తగా ఎంపిక చేయాలని, ఒక వారంలో కాంగ్రెస్ సమన్వయకర్తలకు శిక్షణా శిబిరం నిర్వహిస్తామన్నారు.. ఓటరు మ్యాపింగ్ వారంలోగా పూర్తి చేయాలని కోరారు. రేపటిలోగా అన్ని బూత్‌లలో బూత్‌ల వారీగా వాట్స్ యాప్ గ్రూప్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్ఎస్పి నీరు విడుదల చేయనందుకు నిరసనగా అన్ని మండలకేంద్రాలలో ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు.

## ఆజాధికా అమృత్ మహోత్సవం మేరీ మిట్టి మేర దేశ్ కార్యక్రమం



నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) రిపోర్టర్ సతీష్ సెప్టెంబర్ 01 ఈరోజు మేరీ మిట్టి మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా సోన్ మండల కేంద్రంలో పవిత్ర గోదావరి నదిలో స్నానం ఆచరించి గోదావరి మట్టిని సేకరించడం జరిగింది. అనంతరం ఇంటింటికి తిరిగి మట్టి సేకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మార గంగారెడ్డి, డాక్టర్ నరేష్ , కంతి రవి , పెండేపు బాలకృష్ణ, జక్కా ప్రశాంత్, వెంకటేష్ ,మామిడాల సంతోష్, సాయన్న, పోషెట్టి, అన్వేష్, గాండ్ల అభి, పత్తి రంజిత్, పత్తి రాజు, నరసయ్య పాల్గొన్నారు.




## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని

రాయికల్: రాయికల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్ కు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాయికల్ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు ఇట్టి సందర్భంగా మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతు ,తెలంగాణ రాష్ట్రంలోఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సిపిఎస్ విధానమును రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు . పాత పెన్షన్ విధానం లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు మానసిక క్షోభకు గురి అవుతున్నారు. గతంలో అనేక పర్యాయాలు సిపిఎస్ విధానం రద్దుపరిచి పాత పెన్షన్ విధానం అమలు చెయ్యాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వ ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతి నిధులకు, మంత్రులకు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అని మరియు నిరసనలు, ఉద్యమాలు చేసినాము. కానీ ఎలాంటి పురోగతి లేనందువల్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని తీసుకువస్తున్నామని ప్రభుత్వం ఇకనైనా స్పందించాలని పేర్కొన్నారు ఈ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఎస్ గంగాధర్ రాజేంద్రప్రసాద్ ,చెరుకు మహేశ్వర శర్మ శ్రీధర్ తదితరుకు పాల్గొన్నారు

## హైదరాబాద్ సోమాజిగూడలో వైష్ణవి కన్స్ట్రక్షన్ గ్రూప్ రేషన్



సోమాజిగూడ: బయో ఉత్పత్తుల యొక్క పర్యావరణ సుస్థిరత పట్ల దృఢమైన నిబద్ధతను కొనసాగిస్తూ, చేతుల పరిశుభ్రత, వైరస్ గుర్తింపు మరియు నివారణకు ప్రాధాన్యతనిచ్చే క్రిమిసంహారక ఉత్పత్తులను తయారు చేయడంలో తన విశేషమైన సహకారాన్ని అందించారు.రేషన్ బయో ప్రొడక్ట్స్ అనేది దాని పర్యావరణ అనుకూల BIO-CARE ఉత్పత్తులకు పేరుగాంచిన ఏకైక అగ్రగామి సంస్థ. ఆవిష్కరణ మరియు స్థిరత్వానికి స్థిరమైన అంకితభావంతో, పనితీరులో రాణించడమే కాకుండా కఠినమైన పర్యావరణ అనుకూల ప్రమాణాలకు కట్టుబడి ఉండే క్రిమిసంహారక పరిష్కారాలను మరియు A వంటి ప్రసిద్ధ సంస్థల నుండి ధృవీకరణల ద్వారా రేషన్ బయో ఉత్పత్తులు గుర్తింపు పొందాయి. ఈ ప్రశంసలు అత్యున్నత స్థాయి ఉత్పత్తి నాణ్యత, భద్రత మరియు పర్యావరణ బాధ్యతను నిర్వహించడంలో సంస్థ యొక్క నిబద్ధతను ప్రకటిస్తామని తెలిపారు.

## తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేసిన గౌడ సంఘం



ముస్తాబాద్ సెప్టెంబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం లోని ప్రతి గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమి 560 జీవో ప్రకారం 09/07/1996 రోజున 560 అమలు జరిగిందని తెలిపారు. ఈ 560 జీవో ప్రకారం మండలం లోని గ్రామ నెట్ సంస్థలకు 5(ఎర్ర) ఎకరాల ప్రభుత్వ స్థలాలలో గౌడ కులవృత్తులకు ఉపయోగకరంగా ఉండే ఈతవనాలు తోటవనాలు పెంచడం కోసము ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వం కేటాయించాలని మండల ప్రతి గ్రామ గౌడ సంఘాల సభ్యులు కలిసి గౌడ స్థానిక తహసీల్దార్ ఎమ్మార్వో కే గణేష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ్ సంఘ అధ్యక్షులు ఎం బాలరాజ్ గౌడ్, రామచంద్ర గౌడ్, జి వెంకయ్య స్వామి, కే సత్తయ్య, తెల్లుమద్ది దేవరాజ్ గౌడ్, బదనకల్ టి వెంకటస్వామి గౌడ్, మోనికుంట ఎం వెంకట గౌడ్, మద్దికుంట కే బాలకిషన్ చికోడు కే ఎల్ల గౌడ్, చిప్పలపల్లి శ్రీనివాస్ గౌడ్ నాగపూర్ పి శ్రీనివాస్ గౌడ్, గూడూరు అంజయ్య గౌడ్ గూడెం యాదగిరి గౌడ్, పోతుగల్ రాములు గౌడ్ ఆవునూరు బి నర్సయ్య గౌడ్ కొండాపూర్ బాల గౌడ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## గ్రామ సర్పంచ్ బర్మా లక్ష్మి నరసయ్య ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం

నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) సెప్టెంబర్ 01: ఈరోజుసోన్ మండలకడ్తాల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి బర్మా లక్ష్మీ రాజ నరసయ్య గారి ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ గంగాధరయ్య గారు, మండల పశు వైద్యాధికారి డాక్టర్ మహేష్ గారు, వైద్య సిబ్బంది శ్రీమతి సుప్రియ మరియు నరేష్ కరుణాకర్ గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీ గోపాల్ గారు గోపాల మిత్రులు సురేష్ ,సురేందర్, భోజన్న పిఎసిఎస్ డైరెక్టర్ దాస్ గారు, ఏం సి డైరెక్టర్ రాజా రాజన్న గారు వీడీసీ సభ్యులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది 15 పశు వులకు గర్భకోశ చికిత్సలు,నట్టల నివారణ మందులు 65 దూడలకి, 5 పశువులకి కృత్రిమ గర్భధారణలు,55 గొర్రెలు మేకల కి చికిత్సలు అందించడం జరిగింది, ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది.



## బీజేపీ ఆధ్వర్యంలో మేరా మాటి మేరా దేశ్

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 01( వాయిస్ టుడే): భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు కొత్తపల్లి పట్టణంలో ఉన్న శివాలయంలో మేరా మాటి మేరా దేశ్ మట్టి సేకరణ అమృత కలశం పూజ చేసి అనంతరం పట్టణంలో గడప గడప తిరిగి మట్టి సేకరించినం కెంచ శేఖర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1నుండి 15తేదీ వరకు జరుగును. పవిత్రమైనవంటి కార్యక్రమంలో ప్రతి భారతీయుడు స్వచ్ఛందంగా పాల్గొన్ని విజయవంతం చేయాలనీ కోర్చున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడిపాక రాములు,బీజేపీ జిల్లా కార్మిక విభాగ సెల్ కారం రవి ప్రసాద్, జిల్లా దళిత మోర్చా కార్యదర్శి ఎర్రోళ్ల ప్రదీప్,బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల హరి ప్రసాద్, ఉపాధ్యక్షులు గోపు మునిందర్ రెడ్డి,గుళ్ళపల్లి మల్లికార్జున్,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు మహేశని హరి బాబు,ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు దూస సంతోష్, పట్టణ కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మ్యాకల పోచమల్లు, బూత్ అధ్యక్షులు బైరి శశిన్, కోటగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలోకి జోరుగా వలసలు

మునగాల, సెప్టెంబర్ 1(వాయిస్ టుడే) మునగాల మండల కేంద్రంలోని హరిజనవాడకు చెందిన 40 మంది బిఆర్ఎస్ పార్టీ యొక్క పథకాలకు ఆకర్షితులై కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలమని, తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ శ్రీరామరక్ష అని, గులాబీ జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని, బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వచ్చిన మీ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మూడోసారి విజయకేతనం ఎగరవేస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల గ్రామ అధ్యక్షులు ఉడుం కృష్ణ పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మునగాల గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుంకర అజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల యుగంధర్ రెడ్డి, నాగబాబు, ఎల్ శ్రీను, గట్టు ఉపేందర్ ఇతరులు పాల్గొన్నారు.

## నరసింహులగూడెంలో నరమేధం సృష్టించిన హంతకులకు జీవిత ఖైదు విధించిన కోర్టు



సూర్యాపేట, సెప్టెంబర్1 (వాయిస్ టుడే జిల్లా ప్రతినిధి) సూర్యాపేట జిల్లా మునగాల మండలం, నర్సింహులగూడెం గ్రామ సర్పంచ్ జూలకంటి పులిందర్ రెడ్డి హత్య కేసులో తుది తీర్పు వెల్లడించిన సూర్యాపేట కోర్టు 2014 జనవరి 30న కోదాడ లో దారుణ హత్యకు గురైన జూలకంటి పులిందర్ రెడ్డి దాదాపు ఐదేళ్ల పాటు కొనసాగిన విచారణ ఆరుగురు నిందితులకు యావజీవ శిక్ష విధించిన సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీరాజగోపాల్ విచారణ సమయంలో జలీల్ అనే నిందితుడు మృతి. జీవిత ఖైదు శిక్ష విధించబడిన ఐదుగురు నిందితులు: షేక్ షబ్బీర్, కొప్పుల లక్ష్మీనారాయణ, షేక్ ఇబ్రహీం, మాతంగి శ్రీను, ధూళిపాల నరేందర్. కోర్టు తీర్పు నేపథ్యంలో నర్సింహుల గూడెం గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మోహరించిన పోలీసు బలగాలు.

## హోరెత్తనున్న బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

**ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ విజయాన్ని ఆకాంక్షిస్తూ 100 ఆటోలతో ప్రచారం**

**వంకాయలపాటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఆటోలతో ప్రచారం ప్రారంభం**



కోదాడ, సెప్టెంబర్ 1(వాయిస్ టుడే ప్రతినిధి) కోదాడ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం హోరెత్తనున్నది. శుక్రవారం కోదాడ పట్టణంలో వంకాయలపాటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో 100 ఆటోలతో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ విజయాన్ని ఆకాంక్షిస్తూ చేపట్టిన ప్రచారాన్ని బిఆర్ఎస్ నాయకులు పలువురు ప్రారంభించారు. ఈ సందర్భంగా వంకాయలపాటి మురళీకృష్ణ మాట్లాడుతూ...... హైదరాబాద్ కు చెందిన రావూరి రాజేందర్ వెన్ను సురేష్, ఎన్ .ఆర్. ఐ గుడిపాటి సంతోష్ లు ఎమ్మెల్యే మీద అభిమానం తో ఆయన గెలుపు కోసం ఈ ఆటో ప్రచారం చేపట్టారన్నారు. కోదాడ లో ఎమ్మెల్యే బొల్లం భారీ మెజార్టీ తో విజయం సాధిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో తుమ్మల పల్లి భాస్కర్ ,ముత్తవరపు రమేష్ , గంగూరి సంతోష్ , సంపేట ఉపేందర్, కుమదన చందర్ రావు,సాదినేని అప్పారావు,దొడ్డ సురేష్,రషీద్ , వలదాసు సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



కోదాడ /నడిగూడెం :సెప్టెంబర్ 1(వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన కలకొండ గోపాలస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామం మాజీ సర్పంచ్ రామిని విజయవర్ధన్ రెడ్డి శుక్రవారం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం రూ.2000 అందజేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వీఎల్ఎన్ గౌడ్, కలకొండ వీరయ్య, కలకొండ గురవయ్య,బద్రి, కనకం రవి, హరీష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు అభినందనీయం: సర్పంచ్ పద్మాప్రభాకర్ రెడ్డి



కోదాడ/ నడిగూడెం: సెప్టెంబర్1( వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం లోని రత్నవరం గ్రామం లో తెలంగాణ భవన నిర్మాణం కార్మికుల సంక్షేమ మండలి, సీ ఎస్ సీ హెల్త్ కేర్ వారి అధ్వర్యంలో శుక్రవారం ఉచిత ఆరోగ్యా పరీక్ష శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని గ్రామ సర్పంచ్ పగడాల పద్మాప్రభాకర్ రెడ్డి అన్నారు.ఈ శిబిరం లో 50 రకాల పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీ ఎస్ సీ జిల్లా కోఆర్డినేటర్ జెల్ల తారక్, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీలో చేరిన పలువురు యువకులు

నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) సెప్టెంబర్ 01: దిలావార్ పూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు నేడు బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి సమక్షంలో బీజేపీ చేరారు. ఈ సంధర్భంగా మహేశ్వర్ రెడ్డి గారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యం రెడ్డి, పీసరి శైలేశ్వర్, వీరేశ్, వొడిసెల అర్జున్, భూపతి రెడ్డి, భూపాల్ రెడ్డి,వినాయక్ రెడ్డి, అంజుకూమర్ రెడ్డి, చందు తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్ జి ఎఫ్ క్రీడాపోటీలు నిర్వహించడం జరిగినది

ముస్తాబాద్ సెప్టెంబర్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా.ముస్తాబాద్ మండల కేంద్రంలో. జడ్పీహెచ్ఎస్ నామపూర్ హైస్కూలు లో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించాడం జరిగింది ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు మాజి సెస్ డైరెక్టర్ శ్రీ ఏనుగు విజయరామరావు పార్టీ అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు ,నామపూర్ సర్పంచ్ వేముల విజయ రామిరెడ్డి ,చిప్పలపల్లి సర్పంచ్ తాడెపు జ్యోతి ఎల్లం ,నామపూర్ ఉప సర్పంచ్ తిరుపతి స్కూల్ చైర్మన్ కోత్తపల్లి నారాయణ, వైస్ చైర్మన్ తప్పేట మాధవి రాజబాబు చిప్పలపల్లి స్కూల్ చైర్మన్ సిలివేరు స్వామి, నామపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు, తాడేపూ అనిల్, చిప్పలపల్లి రాజలింగం గౌడు మాజీ ఎంపీసీ..డైరెక్టర్ తడెపు సురేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు వకీలాద్దీన్ ,పార్టీ నాయకులు కడమంచి దేవేందర్, గుండావేణి కుమార్ ఆకారం బాలచంద్రం పవన్ కొమ్మట శ్రీనివాస్, దేవ రాజు, భరత్ స్వామి, నరేంద్ర చారి,గిరిబాబు ప్రధానోపాధ్యాయులు కోనేటి సమ్మయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. విజే తాలకు మాజీ ఏ ఎం సి.వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు తండ్రి అయిన కొమ్మటీ నర్సయ్య జ్ఞాపకార్తముగా క్రీడాకారులకు విజేతలకు బహుమతులు అందచేయడం జరుగుతుంది.



## నోటీసులకు భయపడం ఉద్యమాన్ని ఆపం

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న

### ఏఎన్ఎంల సమ్మెకు బిఎస్పి , ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల మద్దతు

నారాయణపేట సెప్టెంబర్ 01(వాయిస్ టుడే): రెగ్యులరైజేషన్ కోసం ఈనెల 16 వ తేదీ నుంచి సెకండ్ ఏఎన్ఎంలు చేస్తున్న నిరగవధిక సమ్మె శుక్రవారంకి 17వ రోజుకు చేరుకుంది. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ మున్సిపల్ పార్క్ దగ్గర ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో ఏఐటియుసి నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5200 మంది సెకండ్ ఏఎన్ఎంలు ఏఐటియుసి ఆద్వర్యంలో ఉద్యోగ భద్రతకై రెగ్యులరైజేషన్ కోసం నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ ప్రజారోగ్యం పట్ల ఏఎన్ఎం ల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నదని, పైగా 16 18 సంవత్సరాలనుంచి వెట్టి చాకిరి చేస్తున్న ఏఎన్ఎంలు తమ హక్కులకై పోరాడుతుంటే ప్రభుత్వం నోటీసులు ఇచ్చి చట్టబద్ధంగా సమ్మె చేస్తున్న ఏఎన్ఎంల ను బెదిరించే ప్రయత్నం చేస్తున్నదని కొండన్న ఆరోపించారు. పోరాటాలకు పురిటిగడ్డ అయిన తెలంగాణ గడ్డమీద పుట్టిన ఆడబిడ్డలైన ఏఎన్ఎంలు తాటాకు చప్పుళ్ళకు ప్రభుత్వ బెదిరింపులకు భయపడబోరని కొండన్న పేర్కొన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వం ఏఎన్ఎంల పట్ల నిర్లక్ష్య వైఖరిని వీడి దేశరతుగా 5200 మందిని రెగ్యులరైజ్ చేయాలని కొండన్న డిమాండ్ చేశారు. 17వ రోజు ఏఐటియుసి ఆధ్వర్యంలో జరుగుతున్న ఏఎన్ఎంల సమ్మె కు బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ సమగ్ర శిక్ష అభియాన్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి , గంగుల కృష్ణారెడ్డి రాఘవేందర్ లు మద్దతుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర సెకండ్ ఏఎన్ఎం యూనియన్ నాయకులు శోభ స్వరూప మంజుల వెంకటేశ్వ రమ్మ చంద్రకళ శారద. భారతి సుజాత సునీత అనసూయ లక్ష్మి మహేశ్వరి దేవిక సుమలత సుధారాణి శీబారాణి శ్రీదేవి అలవేలు మునెమ్మ శివలీల తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు కళ్యాణ మండపానికి భూమిపూజ

నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.1(వాయిస్ టుడే) భైంసా పట్టణంలోని గణేష్ నగర్లో మున్నూరు కాపు కళ్యాణ మండపానికి శుక్రవారం ముధోల్ ఎమ్మెల్యే జి.విట్ఠల్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతుందని వెల్లడించారు. అదేవిధంగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సైతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ పి. కృష్ణ, కౌన్సిలర్ రాజేశ్వర్, కపిల్, ఏఎంసి డైరెక్టర్ తోట రాము, సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్, గోపాల్, బోసి లక్ష్మణ్, చిన్నన్న, అడ్వకేట్ విట్టల్, రావుల చిన్నన్న, పెరుగు బాబు, అల్లం సాయినాథ్, మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేను పక్కా లోకల్ ఒక్క అవకాశం ఇవ్వండి

### ఎమ్మెల్యేగా నాలుగు సార్లు ఓటమి చెందిన ప్రజల మధ్య ఉన్న

### ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### న్యాయవాదుల మద్దతు కోరిన కాంగ్రెస్ నేత అది శ్రీనివాస్



వేములవాడ, సెప్టెంబర్ 1 (వాయిస్ టుడే) వేములవాడ నియోజకవర్గ అభ్యర్థిగా ఈసారి ఎన్నికల బరిలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. మీ వాడిగా ఏ పనికైనా ముందుండి పని చేస్తాను అసెంబ్లీ ఎన్నికలు మరో మూడు నెలల్లో జరగనున్న నేపథ్యంలో ఈరోజు వేములవాడ కోర్టు బార్ అసోసియేసియేషన్ కు వచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ అభ్యర్థిగా గత నాలుగు సార్లు వేములవాడ నియోజక వర్గ ఎమ్ఎల్ఏ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రతి ఎన్నికల్లోను తక్కువ మెజారిటీతో ఓటమి చెందడం జరిగింది. ప్రజల మద్దతు నాకు చాలా ఉంది. నేను పక్కా లోకల్ వాడిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఆదరించి, ఆశీర్వదించి ఈ సారి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తాను. మేధావులైన న్యాయవాదులు నాకు మద్దతు ఇచ్చి ఎక్కడికి వెళ్లినా అది శ్రీనివాస్ గెలుపు నకు భాగస్వామ్యం కావాలని కోరారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం, సాగునీటి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. నాలుగు సార్లు ఓడి పోయినా మీ వాడిగా ప్రజల మధ్యలో ఉంటూ ప్రతి సమస్యలోను పాలు పంచు కుంటున్నాను. పక్కా లోకల్ అయినా నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాదులు నెరేళ్ల తిరుమల గౌడ్, నాగుల సత్యనారాయణ, పొత్తూరి అనిల్ కుమార్, రేగుల దేవేందర్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి నక్క దివాకర్, న్యాయవాదులు సుజీవన్, నర్సింగ రావు, కటకం జనార్ధన్, రజనీ కాంత్, జంగం అంజయ్య, రాజ్ కుమార్, బొడ్డు ప్రశాంత్, సీనియర్ , జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు..



## టవర్ సర్కిల్, గంజి, రాజుటీ స్టాల్ ఏరియాలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం

### నగరం నడి బొడ్డున సమస్యల వలయం

### నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ : 01( వాయిస్ టుడే): యాభై ఒకటవ డివిజన్ లోని టవర్ సర్కిల్,గంజి,రాజీవ్ టీ స్టాల్ ప్రాంతాలలో నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం లో భాగంగా వ్యాపారస్తులను కలిసిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామని నగరం నడి బొడ్డున సమస్యలతో సతతమవుతున్నామని అంటున్నారని అన్నారు.స్మార్ట్ సిటీ పనులు అశాస్త్రీయంగా నాణ్యతలోపంతో జరిగాయని వార్షాలకు షాప్ లల్లోకి నీళ్ళు వస్తున్నాయని అంటున్నారని అన్నారు.చిన్న చిన్న గల్లీ లల్లో కనీసం తట్టెడు మట్టి కూడా వేయలేదని వ్యాపారులు వాపోతున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బాధ్యుడు దన్న సింగ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,జీ డి రమేష్, మెతుకు కాంతయ్య,షబానా మహమ్మద్, లయక్, దండి రవీందర్,ముల్కల కవిత, పొరండ్ల రమేష్, మహాలక్ష్మి, స్వరూప, సలిమొద్దిన్,నెల్లి నరేష్,ఇమామ్,జీలకర రమేష్, దామోదర్,ఉప్పరీ అజయ్,బషీర్, మహమ్మద్ భారీ, హనీఫ్,ముల్కల యొన, ప్రభాకర్ పాల్గొన్నారు.

## అర్హులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



అశ్వాపురం, సెప్టెంబర్ 1:(వాయిస్ టుడే): ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసిల్దార్ రమాదేవి అన్నారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 02, 03 తేదీలలో ప్రత్యేక క్యాంపియన్ ద్వారా మండలంలోని 41 పోలింగ్ స్టేషన్లలో బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని ఆమె అన్నారు. 01 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాల నిండిన వారందరూ ఫామ్ 06 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. మరణించిన వారి ఓటును తొలగించేందుకు ఫామ్ 07, మార్పులు చేర్పుల కొరకు ఫామ్ 08 ద్వారా సవరణలు చేసుకోవాలన్నారు. మీ స్థానిక బిఎల్ఓ లేదా voters.eci.gov.in వెబ్ సైట్ లేదా voter help line Mobile app ద్వారా ఫారం 06 నింపి ఓటర్ గా నమోదు, ఫారం 08 ద్వారా సవరణలు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రతాప్, ఆర్ఐ లు రాజేశ్వరరావు, నాగమణి, నరసింహారావు, రమేష్ పాల్గొన్నారు.

## గిరిజన గురుకులను తనిఖీ చేసిన న్యాయమూర్తి



నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.1(వాయిస్ టుడే) మండల కేంద్రమైన ముధోల్ లోని గిరిజన గురుకుల కళాశాలను శుక్రవారం నిర్మల్ న్యాయమూర్తి విజేష్ కుమార్ ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి విద్యార్థినిలకు పలు వివరాలను అడిగి తెలుసు కున్నారు. కళాశాలలో పరిశుభ్రత పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు.

## గడప గడపకు కాంగ్రెస్



కొత్తగూడెం/సెప్టెంబర్ 1(వాయిస్ టుడే) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలో గడప గడపకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మ్యానిఫెస్టో ప్రచార కార్యక్రమమం ను తూము చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాల్ రావు, టీపీసీసీ సభ్యులు నాగసీతారాములు, ఆళ్ల మురళి, ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రజా వ్యతిరేక బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి, కాంగ్రెస్ పార్టీని అధికారం తీసుకురావడానికి తెలంగాణ ప్రజలంతా ఐక్యం కావాలని అన్నారు. తద్వారా ప్రజలు కలలు కన్న బంగారు తెలంగాణ సాధించుకుందాం అని పిలుపునిచ్చారు. మ్యానిఫెస్టో ప్రతిని ఇంటింటికీ అందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఉపసర్పంచ్ చింత నాగమణి, మాజీ ఎంపీటీసీ పూనెం శ్రీనివాస్, తాండ్ర నాగబాబు, ఉప సర్పంచ్ తాటి బాలకృష్ణ, వార్డు సభ్యులు తాటి విజయ్, దినేష్, నాగలక్ష్మి, పాపమ్మ , ఉప్పల హేమంత్, సరిత, కవిత, మాధవి, చింత రమేష్, మైనారిటీ నాయకులు ఆయుబ్ ఖాన్, క్రిస్టోఫర్, బిసి నాయకులు, దేవరగట్ల ప్రసాద్, జక్కపల్లి ప్రసాద్, బ్యాండ్ వెంకట్, రెడ్డి, దుర్గరాశి సతీష్, సూరిబాబు, కృష్ణ, వెంకటేష్, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజేపీ పట్టణ అధ్యక్షుని అద్వర్యంలో జమ్మికుంట లో ఆజాద్ కా అమృత్ మహోత్సవాలు



ప్రధానమంత్రి సూచన మేరకు జమ్మికుంట పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నా మట్టి. ..నా దేశం ( మేరీ మాటి మేరీ దేశ్ ) పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రతి ఇంటింటికి తిరిగి మట్టి స్వీకరణ దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మట్టి స్వీకరణ జరిపించి ఢిల్లీకి పంపించే విధంగా, ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో అమృతవాటిక నిర్మించే సందర్భంలో మన మట్టిని ఉపయోగిస్తారని కావున కార్యకర్తలందరు పట్టణంలో ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, పల్లపు రవి, మోతే స్వామి, ఇటికల సర్పప, తూడి రవిచంద్ర రెడ్డి, బల్సుకురి రాజేష్, రావుల శ్రీనివాస్, మోడం రాజు, కొమ్ము అశోక్, వేముల జగన్, ఉడుగుల మహేందర్, నాగపురి విజయ్, కేశ సరూప, మైస భాగ్య, కనమల లక్ష్మి, పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని శంకర్ పల్లి డిప్యూటీ తహసీల్దార్ వినతిపత్రం అందచేసిన టియుటి ఎఫ్

### శంకర్ పల్లి మండల అధ్యక్షుడు సుదర్శన్ కార్యదర్శి శ్రీనివాస్ చారి



చేవెళ్ల..సెప్టెంబర్ 1(వాయిస్ టుడే)శంకర్ పల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఉపాధ్యాయులందరూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని శంకర్ పల్లి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేయడానికి బయలుదేరగా తహసిల్దార్ లేనందున డిప్యూటీ తాసిల్దార్ కు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి సుదర్శన్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం ను రద్దు పరిచి 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని టి యు టి ఎఫ్ డిమాండ్ చేసారు. 1 సెప్టెంబర్ 2014 తర్వాత నియామకమయిన కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల పెన్షన్ హక్కును కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంటిబ్యూటరీ పెన్షన్ విధానం (సిపిఎస్) ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారింది. సీపీఎస్ విధానం కేవలం 2004 నుండి నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్య కాదు, సెక్షన్ 12 లోని సబ్ సెక్షన్ 4, 5 ల ప్రకారం కాం టి బ్యూటరీ పెన్షన్ పథకాన్ని 1 సెప్టెంబర్ 2004 సంవత్సరానికి పూర్వం నియమించబడ్డ వారికి కూడా అమలుచేసే ప్రమాదం పొంచి ఉన్నది.ఇది యావత్ కేంద్ర,రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయుల విశ్రాంత జీవితానికి పొంచి ఉన్న ముప్పు. ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయునికి, ఉద్యోగికి ఉద్యోగ విరమణ తర్వాత ఇచ్చే పెన్షన్ ఆ ఉద్యోగికి ప్రభుత్వం వేసే భిక్ష కాదు, బహుమానం అంతకన్నా కాదు, ఉద్యోగులు విశ్రాంత జీవనానికి అది భరోసా. నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు మరియు వారి కుటుంబాలకు సామాజిక భద్రత లోపించింది. పెన్షన్ మా హక్కు సీపీఎస్ రద్దయ్యే వరకు తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టి యు టి ఎఫ్) వ్యూహాత్మక పోరు చేస్తుందని తెలియజేశారు. వెంటనే కేంద్రం పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అధారిటీ(పిఎఫ్ ఆర్ డి ఏ) చట్టాన్ని రద్దుపరచాలని నూతన పెన్షన్ విధానం ను రద్దు పరిచి 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీ యు టీ ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు. సుదర్శన్, శ్రీనివాస్ చారి,గౌరవ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు,నరేందర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి, వెంకటేశ్వర రావు, కార్యదర్శులు,జగదీశ్వర్, వరప్రసాద్, మోహన్ రెడ్డి, రాము శర్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజులో 8 మోకాళ్ల కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల చరిత్రలో ఇదే తొలిసారి**

**వేములవాడ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ అనిల్ బృందం నేతృత్వంలో చికిత్స లు**

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 500 ఆర్థో శస్త్ర చికిత్సలు నిర్వహించడం మరో రికార్డ్**



వేములవాడ, సెప్టెంబర్ 1 (వాయిస్ టుడే) వేములవాడ ఏరియా హాస్పిటల్‌లో ఒకే రోజులో 8 మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించి వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి చరిత్ర సృష్టించింది. ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మహేష్ పర్యవేక్షణలో డాక్టర్ అనిల్, డాక్టర్ శశికాంత్ బృందం మోకాలి మార్పిడి చికిత్స లు ఆగస్ట్ 29న నిర్వహించింది. రోగులు వేగంగా కోలుకుంటున్నారు. ఒక్కో మోకాలి మార్పిడి చికిత్స కు ప్రైవేట్ ఆసుపత్రిలో చేసుకుంటే రూ.లక్ష 50 వేల రూపాయలు మొత్తంగా రూ.12 లక్షల ఖర్చు అవుతుంది. ఆ మొత్తాన్ని భరించలేక బాధను దిగిమింగుతూ పేద ప్రజలు ఇంతకాలం జీవనం సాగించారు. వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు ఉచితంగా చేస్తున్న సమాచారం వారికి చేరడంతో ఆసుపత్రికి వైద్యులను సంప్రదించగా విజయవంతంగా ఆపరేషన్ లు పూర్తి చేశారు. ఈ విషయాన్ని వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో వెల్లడించింది.కాగా ఇప్పటి వరకూ రికార్డ్ స్థాయిలో వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 500 ఆర్థో శస్త్ర చికిత్సలు అనతికాలంలోనే నిర్వహించడం మరో రికార్డ్. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో





ఒకే రోజులో 8 మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించి చరిత్ర సృష్టించాం. నాకు తెలిసి తెలంగాణ రాష్ట్రంలోని ఉస్మానియా, గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా ఒకే రోజు 8 మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు చేయలేదు. మేము కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా శస్త్ర చికిత్సలు నిర్వహించడం ఆనందంగా ఉంది. డాక్టర్ అనిల్ అన్నారు.

### సమిష్టి కృషితో నే రికార్డ్ శస్త్ర చికిత్సలు

వైద్యులు, సిబ్బంది సమిష్టి కృషితో నే రికార్డ్ స్థాయిలో మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలు చేయగలిగాం. ఖరీదైన మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలు ఈ ఆస్పత్రిలో ఉచితంగా అందుబాటులోకి రావడంతో పేద ప్రజలు తమ శాశ్వత మోకాళ్ళ మార్పిడి సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందడం సంతోషంగా ఉంది. మంత్రి , ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నారు.డాక్టర్ మహేష్, పర్యవేక్షకులు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి,వేములవాడ వైద్యులు, సిబ్బందికి అభినందనలు ప్రభుత్వ వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఒకే రోజులో 8 మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించడం అభినందనీయం. ఖరీదైన ఈ మోకాళ్ళ మార్పిడి శస్త్ర చేసుకొనే స్థోమత లేని పేద ప్రజలకు ప్రభుత్వాసుపత్రుల్లోనే శాస్త్రవేత్తలు నిర్వహించడం వారికి వరం కానుంది. పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలుగుతుంది. ఇలాంటి అరుదైన ఫీట్ సాధించడంలో భాగస్వామ్యమైన వైద్యులు సిబ్బందికి జిల్లా యంత్రాంగం పక్షాన అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

## విలీన గ్రామాల అభివృద్ధి: మేయర్ సునీల్ రావు

### 1వ డివిజన్‌లో పర్యటన



కరీంనగర్ సెప్టెంబర్ 01(వాయిస్ టుడే )నగరం మధ్యలో ఉన్న డివిజన్లు ఎలాగైతే అభివృద్ధి చెందాయో విలీన గ్రామాలు, శివారు ప్రాంత డివిజన్ల ను కూడ అదే విధంగా అభివృద్ధి చేస్తున్నామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం 1వ డివిజన్ లో పర్యటించారు. తీగల గుట్టపల్లి ప్రాంతంలోని సరస్వతి నగర్ లో కార్పోరేటర్ కొలగాని శ్రీనివాస్ తో కలిసి నగరపాలక సంస్థకు చెందిన రూ.24 లక్షల నిధులతో మంచి నీటి సరఫరా పైపులైన్ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి, పనులు ప్రారంభం చేశారు. పైపులైన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్, అదికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ..మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మెన్ వినోద్ కుమార్ సూచనల మేరకు 8 విలీన గ్రామాల డివిజన్లను సమగ్రంగా అభివృద్ధి చేందుకు నగరపాలక సంస్థ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దశల వారిగా విలీన గ్రామాల డివిజన్ల అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేకంగా విలీన గ్రామాల డివిజన్ల మంచి నీటి సరఫరాను మెరుగు పరిచేందుకు రూ.147 కోట్లు కేటాయించిందన్నారు. ప్రజల త్రాగు నీటి సమస్యను శాశ్వతంగా తీర్చేందుకు ప్రతి విలీన డివిజన్ లో ప్రతిపాదనలు రూపొందించి పైపులైన్ వేసి ప్రజలకు త్రాగు నీరు అందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి హామీ నిధులకు సంబంధించిన 132 కోట్లలో విలీన గ్రామాల డివిజన్ల అభివృద్ధికే అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. త్వరలోనే డివిజన్ వారిగా అభివృద్ధి పనులన్ని ప్రారంభం చేసి, పూర్తి చేస్తామని తెలిపారు. సీఎం అస్యూరెన్స్ నిధుల్లో తీగలగుట్టపల్లి ప్రాంతం అభివృద్ధికి దాదాపు 6 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



## ఆల్ఫోర్స్ న్యూట్రివిబిన్ 2023

కరీంనగర్ సెప్టెంబర్ 01(వాయిస్ టుడే )స్థానిక ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలల్లో జాతీయ పోషకాహార వారం 'ఆల్ఫోర్స్ న్యూట్రివిబిన్ 2023' అనే పేరిట వారం రోజుల వేడుకలను కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..వారం రోజుల కార్యక్రమంలో భాగస్వాములై ప్రజలకు వివిధ రకాల పోషక విలువలు గురించి అవగాహన కలిగించాలని కోరారు. విద్యార్థినీలకు వివిధ రకాల పోషక పంటలపై పోటీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా గాజె రమేష్



కరీంనగర్ సెప్టెంబర్ 01(వాయిస్ టుడే )బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా గాజె రమేష్ ని జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా గాజె రమేష్ మాట్లాడుతూ..బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి, బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. బీసీల హక్కుల గురించి అవగాహన కలుగజేస్తానని తెలిపారు.నన్ను నియమించిన జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, బీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఒకే రోజు 13 డెలివరీలు

వేములవాడ, సెప్టెంబర్ 1 (వాయిస్ టుడే) ఏరియా ఆసుపత్రిలో ఒకేరోజు 13 మంది డెలివర్ చేయడం జరిగింది. అందులో (4) సాధారణ కాన్పులు, (9) ఆపరేషన్ చేయడం జరిగింది. ఆగస్టు నెలలో 161 డెలివరీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెంట్ మాట్లాడుతూ డెలివరీలో పాల్గొన్న డాక్టర్లను, సిబ్బందిని అభినందించారు. అలాగే మొదటి కాన్పులో నార్మల్ డెలివరీ అయి ఆడబిడ్డ జన్మిస్తే వాళ్లకు ఉయ్యాల ఇస్తున్నామని తెలియజేశారు. వేములవాడ, చుట్టుపక్కల మండలాల ప్రజలు ఏరియా ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మెడికల్ సూపరింటెంట్ రేగులపాటి మహేష్ రావు, డాక్టర్ చైతన్య సుధా, సంతోష్ చారి, తిరుపతి, జ్యోతి, బిందు, ఆఫీస్ సూపరింటెంట్ నాగరాజు, హెడ్ నర్స్ స్టెల్లా, స్టాఫ్ నర్స్ భాగ్యలక్ష్మి, లక్ష్మీ దేవరకొండ, అరుణ్ సాయి, జ్యోతి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ట్విట్టర్లో అభినందించిన మంత్రి కేటీఆర్

వేములవాడ, సెప్టెంబర్ 1 (వాయిస్ టుడే) ఒకే రోజులో 8 మోకాళ్ల కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల చరిత్రలో ఇదే తొలిసారి అని వేములవాడ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ అనిల్ బృందం నేతృత్వంలో చికిత్స లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 500 ఆర్థో శస్త్ర చికిత్సలు నిర్వహించడం మరో రికార్డ్ అని ట్విట్టర్లో అభినందనలు తెలిపిన మంత్రి కేటీఆర్.






## నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్

కొత్తగూడెం/సెప్టెంబర్ 1(వాయిస్ టుడే) : నేషనల్ హెల్త్ మిషన్ స్కీములో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌకులో ఏర్పాటు చేసిన నిరసన శిభిరంలో అయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి, నేటికీ దశబ్ద కాలం పూర్తవుతున్న ఒక్క ఉద్యోగుని కూడా పెర్మనెంట్ చేయలేదని అన్నారు. రాష్ట్రంలో సుమారుగా 16,000 మంది ఉద్యోగులు గత 23 సంవత్సరాలు నుండి పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యం అందించడంలో వారి ప్రాణాలను కాపాడడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినట్టు నేషనల్ హెల్త్ మిషన్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులందర్నీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని హెల్త్ ఇన్సూరెన్స్ పదిలక్షలు కల్పించాలని, దురదుష్టవత్తు మరణించిన వారికి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ స్కీమ్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిపెల్లి మధుకర్, సాధాలక్ష్మి,రాణి, గంగుభాయ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం క్యాంప్ ఆఫీస్‌కు ఉత్తరాల ద్వారా డీఎస్సీ అభ్యర్థుల వినూత్న నిరసన

నిర్మల్ జిల్లా రిపోర్టర్ నవీన్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 1: రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల పట్ల అనుసరిస్తున్న నిరంకుశ మొండి వైఖరి విడనాడి తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించకపోతే తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వ పాలన భూస్థాపితం చేస్తామని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు వాగ్మారే మహేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఆరు రోజుల క్రితం 5089 పోస్టులతో వేసిన డీఎస్సీ నోటిఫికేషన్ రద్దుచేసి, గత అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించిన 13,089 పోస్టులతో పాటు ఉపాధ్యాయుల సర్దుబాటు అనంతరం మిగిలిన 9000 ఉపాధ్యాయ పోస్టులను కలిపి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 5 సంవత్సరాల తర్వాత 6 లక్షల మంది అభ్యర్థులకు 5వేల పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ వేయడం చాలా అన్యాయమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ అధికార పీఠం ఎక్కేందుకు తక్కువ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ వేసి విద్యార్థి, నిరుద్యోగ డీఎస్సీ అభ్యర్థులందరినీ బలి చేయాలనుకోవడం మూర?త్వమని, తక్షణమే ప్రభుత్వం మెగా డీఎస్సీ వేయకుంటే విద్యార్థి నిరుద్యోగులంతా అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తామని, అవసరమైతే తెలంగాణలోని అన్ని గ్రామాలకు తరలి వెళ్లి ప్రజలతో మమేకమై కేసీఆర్ ప్రభుత్వ నిజస్వరూపాన్ని బట్ట బయలు చేస్తూ బి. ఆర్.ఎస్.పార్టీ అధికార పతనానికి శ్రీకారం చుడుతామని వారు హెచ్చరించారు. హైదరాబాదులో నిన్న శాంతియుతంగా ఆందోళన చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులను అక్రమంగా అరెస్టు చేసి గోషా మహల్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడటం కెసిఆర్ ప్రభుత్వ నిరంకుశ దుర్మార్గ పాలనకు నిదర్శనమని, ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్పాలే నవీన్,పిడిఎస్ యు నాయకులు మున్నా, విలాస్, మరియు డిఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.ం

## 11న రాష్ట్ర వ్యాప్త సమ్మె

### -యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టేకుమల్ల సమ్మయ్య



కరీంనగర్ సెప్టెంబర్ 01(వాయిస్ టుడే )రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11న జరిగే సమ్మెను చేయాలని యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు టేకుమల్ల సమ్మయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న సమ్మె నోటీస్ డీడబ్లూఓ, డీఆర్ఓ లకు అంగన్వాడీ యూనియన్ నాయకులు, టీచర్స్ అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ..రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే మంత్రి సత్యవతి రాథోడ్, ఐసీడీఎస్ కమిషనర్ లకు వినతిపత్రం సమర్పించనప్పటికి అధికారుల నుంచి స్పందన రాకపోవడంతో సమ్మెకు పోవాల్సి వస్తుందని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26,000లు ఇవ్వాలని, పెన్షన్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు ఆసరా, కల్యాణ లక్ష్మీ, గృహలక్ష్మీ ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని అన్నారు. ఇతర సమస్యల పరిష్కారం కోసం జరిగే సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని సమ్మయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ,రజిత, డి,రజిత, నాయకులు కె.అరుణ, అనురాధ, విజయ, రాజాదేవి, శారద, పద్మ, శైలజ, మంజుల, సంధ్య, కవిత, అంజలి తదితరులు పాల్గొన్నారు



## విజయవంతంగా ముగిసిన లయన్స్ క్లబ్ ఉచిత నేత్ర వైద్య శిబిరం

గంభీరావుపేట సెప్టెంబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి) లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఛారిటబుల్ కంటి ఆసపత్రి రేకుర్తి వారి సౌజన్యంతో కొండా వేణు మూర్తి,చిదుర సురేష్ ల ఆధ్వర్యంలో గంభీరావుపేట లయన్స్ క్లబ్ స్థానిక రెడ్డి సంఘ భవనం లో ఉచిత నేత్ర శిభిరం నిర్వహించబడినది. ఉచిత నేత్ర శిబిరం ను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు ప్రారంభించారు. గంభీరావుపేట లయన్స్ క్లబ్ మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ వారు తెలియజేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని చుట్టుపక్కల ఉన్న పలు గ్రామాలలోని ప్రజలు ఉచిత నేత శిబిరానికి భారీగా తరలివచ్చారు . 81 మందికి పరీక్షలు నిర్వహించగా ఉచిత కంటి ఆపరేషన్ కోసం పద్దెనిమిది మందిని ఎంపిక చేసి లయన్స్ క్లబ్ కు చెందిన బస్సులో పంపించడం జరిగిందని గంభీరావుపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి చెప్పారు. ఉచిత నేత్ర శిబిరంలో సహకరించిన డాక్టర్ చిరంజీవి, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ కూతుబ్ లకు సంతోష్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఇషికా ఫార్మా కు చెందిన సింగారపు రాజకుమార్ గౌడ్ రోగులకు మందులు ఉచితంగా అందివ్వడం జరిగింది.. కార్యక్రమంలో సెక్రెటరీ ఎర్ర శ్రీనివాస్ ట్రెజరర్ చేపూరి కిషన్, సభ్యులు సాయబుగారి స్వామి గౌడ్ చిట్టెంపల్లి నరసింహారాజు, లింగంపల్లి పరశురాముల గౌడ్, దేవసాని కృష్ణ , సాయబుగారి దేవదాసు గౌడ్, గొల్లపల్లి నాగరాజు గౌడ్ వాలంటీర్లు బిక్షపతి, బాలు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులకు జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి పిలుపు



తుర్కపల్లి, వాయిస్ టుడే సెప్టెంబర్:01: రానున్న శాసనసభ. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరంతరం పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బొ రెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల విస్తృత స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. ఇంటికో ఉద్యోగం. ఏటా కోట్ల ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసానికి చేసిన కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. మిగులు బడ్జెట్ తో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తన అసమర్ధ. అవగాహన లోపంతో రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చి భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కు దక్కుతుందని ఆరోపించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాల బూత్ కమిటీల అధ్యక్షులను (ఎన్ రోలర్స్) నియమించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ శాసనసభ సభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్. టిపిసిసి అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్య రెడ్డి మండల కార్యనిర్వాహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎలుగల రాజయ్య. సర్పంచ్ బానోత్ బిచ్చు నాయక్. ఎంపీటీసీ సభ్యులు దీరవత్ ప్రతిభ రాజేష్ నాయక్. మోహన్ బాబు నాయక్. కానుగంటి శ్రీనివాస్ యాదవ్. బో రెడ్డి వనజ హనుమంతరెడ్డి. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు తలారి అశోక్. గ్రామశాఖ సోమల వెంకటేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల మల్లు యాదవ్ నాయకులు బండారి శ్రీను. గడ్డమీది యాదగిరి. అరిగే మహిపాల్. కోట జహంగీర్. పసుల సత్యనారాయణ. కురెళ్ళ బాలకృష్ణ.భాస్కర్ రెడ్డి. బొల్లారం జగదీష్ పాముల రాజు గౌడ్.ఆకుల శేఖర్ సోమల బీరయ్య.భాస్కర్ నాయక్. భూక్య రమేష్ నాయక్ గురు శ్రీ శైలం,మహేష్ నాయక్,నరేష్ నాయక్ తో పాటు అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంగాల అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరిన తోట మల్లేష్



నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) సెప్టెంబర్ 01 సోన్ మండలంలోని బొప్పారం గ్రామానికి చెందిన RMP డాక్టర్ తోట మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలోకి చేరారు. ఈ సంధర్భంగా నిర్మల్ మాజీ ఎమ్మెల్యే బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు కండువా కప్పి పార్టీ లోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సరికెల గంగన్న, మార గంగారెడ్డి, జమాల్ ,సత్యం చంద్రకాంత్, శ్రీకాంత్ రెడ్డి, ప్రజోత్ రావ్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక(వాయిస్ టుడే) న్యూస్ సెప్టెంబర్ 1, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని కుటుంబం పోషించలేక ఆత్మహత్య చేసుకున్న సుర లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం 5000వేల రూపాయలు అందజేశారు, దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ వేణుగోపాల్ వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్య ఆంజనేయులు గౌడ్ శ్రీనివాస్ మల్లేశం పార్టీ నాయకులు గ్రామ పెద్దలు యువజన సంఘాలు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

# బీసీ చేయూతతో వర్కర్ ఓనర్ కావాలి

### - మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ సెప్టెంబర్ 01(వాయిస్ టుడే )కనుమరుగైన కులవృత్తులు, చేతి వృత్తులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ అందిస్తున్న లక్ష రూపాయలతో వర్కర్లు ఓనర్లుగా మారాలని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాలకు కులవృత్తులు, చేతివృత్తుల వారికి 1లక్ష రూపాయల ప్రభుత్వ సాయం బీసీ చేయూత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి గంగుల కమలాకర్

మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో నానాటికి కనుమరుగవుతూ నిరాదరణకు గురవుతున్న కులవృత్తులకు పునర్జీవనం అందిస్తూ, కులవృత్తులపై ఆధారపడ్డ వెనకబడిన కులాల వారికి బ్యాంకు లింకేజి, వాయిదాలు లేదా మిత్తి రూపంలో గాని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా కులవృత్తులకు చేయూతనిచ్చే కార్యక్రమం ద్వారా 1లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ఈ లక్ష రూపాయలు దుర్వినియోగం కాకుండా కలెక్టర్ ల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. దీనిలో దళారులు, మధ్యవర్తులు ఎవరు ఉండరని, ఎక్కడైన ఎవరైనా ఈ పథకం కోసం డబ్బులు అడిగిన, ఇచ్చినట్లు తెలిపిన, వెంటనే వారికి రద్దు చేసి అర్హుడైన మరో లబ్దిదారునికి ఈ పథకాన్ని వర్తింపజేస్తామని తెలిపారు. ఇది బీసి బందు పథకం కాదని, బీసీ కులవృత్తుల చేయూత కార్యక్రమమని అన్నారు. శాంతిభద్రతలతో రాష్ట్రం వెలసిల్లుతోందని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధితో గూగుల్ లాంటి సంస్థలు తెలంగాణకు రావడంతో ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయన్నారు. దేశంలోనే తెలంగాణ గొప్ప రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కరీంనగర్ నియోజకవర్గంలోని 705 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మేయర్ వై.సునీల్ రావు మాట్లాడుతూ..ఇది చరిత్రలో లిఖించదగ్గ కార్యక్రమమని, గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా బీసీ కోసం ఆలోచించ లేదని అన్నారు. కలెక్టర్ డాక్టర్ బి.గోపి మాట్లాడుతూ..జిల్లాలో 1700 మంది లబ్దిదారులకు పథకం ద్వారా లబ్ది చేకూర్చడం జరిగిందని, మిగిలిన అర్హులైన వారిని గుర్తించి వారికి కూడా ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. కులవృత్తులు అభివృద్ధి చెంది లబ్ది చేకూరేలా రూపొందించిన ఈ పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటి మేయర్ చల్లా స్వరూప రాణి హరిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటి చైర్మెన్ రెడ్డవేణి మదు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్రరాజు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, పిల్లి శ్రీలత, జెడ్పీటీసీలు, కార్పోరేటర్లు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికైన లింగన్నపేట కవి

### కరీంనగర్ ఫిలింభవన్‌లో పురస్కారం అందజేత

### పురస్కారంతో పాటు బంగారు పతకం అందుకోనున్న ప్రభాకర్



గంభీరావుపేట సెప్టెంబర్ 01(వాయిస్ టుడే ప్రతినిధి) : గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన తంగళ్ళపల్లి ప్రభాకర్ జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికయ్యారు.ఆర్యాణి సకలకళా వేదిక, గౌతమేశ్వర సాహితీ కళాసేవ సంస్థ సంయుక్తంగా ఆగస్టు ఇరవై ఎనిమిది సోమవారం రాత్రి ఏడు గంటల నుండి ఎనిమిది గంటల మధ్యలో వాట్సాప్ వేదికగా ఒక గంట రెండు కవితలను అప్పటికప్పుడు రాసే పోటీని నిర్వహించారు. "స్వాతంత్రమా ఎక్కడ నీ చిరునామా" , "భారతీయ సాంకేతికతా నీకు సలాం" అంశాలను రెండు నిమిషాల ముందు ప్రకటించి వాటిపై రెండు కవితలు రాసి పంపాలని కోరగా తంగళ్ళపల్లి ప్రభాకర్ రాసిన కవితలు జాతీయస్థాయి "అద్వితీయ సాహితీ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. సెప్టెంబర్ పదవ తేదీన కరీంనగర్ ఫిలిమ్ భవన్ వేదికగా పురస్కారం తో పాటుగా బంగారు పథకం తంగళ్ళపల్లి ప్రభాకర్ అందుకోనున్నారు.

## సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్1(వాయిస్ టుడే) సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలో శుక్రవారం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, దాదాపు రెండు వందల మంది కి ఉచిత పరీక్షలు నిర్వహించారు,ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ దీకొండ భూమేష్ మాట్లాడుతూ.కిడ్నీ గుండె లివర్ వ్యాధులు షుగర్ బి పి వ్యాధులకు ఉచిత పరీక్షలు చేసిన అనంతరం నిర్ధారణ అయినా వారికి చికిత్స తీసుకోవాలని సూచించారు, టెస్ట్ చేసిన వారందరికీ రిపోర్ట్స్ అందజేయడం జరిగిందన్నారు, వైద్య శిబిరం నిర్వహించిన వారికి గ్రామం తరపున ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జేటి దేవేంద్ర వెంకన్న, మాజీ ఎంపిటిసి దీకొండ భూమేష్ కుమార్ వార్డు మెంబర్ దాసరి సుధారాణి అశోక్ రెడ్డి పోచాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## దుబ్బాకలో నిర్వహించిన బ్రహ్మకుమారిస్ రక్షాబంధన్ కార్యక్రమం దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ సెప్టెంబర్ 1, సిద్దిపేట జిల్లా దుబ్బాక పరిధిలోని నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమం దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూమి రెడ్డి కొత్త పుష్పలత , సభ్యుడు కడతారు రవీందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల జ్యోతి, కౌన్సిలర్లు ఆస యాదగిరి, సభ్యుడు ఆస స్వామి, తిమ్మాపూర్ PHC మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆస్కా రవి, మున్సిపల్ కమిషనర్ పి. గణేష్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది జనరల్ లిస్ట్ లో వెంకటేష్ ఆకుల శ్రీనివాస్ కుంబాల రవి ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకుడు ఆసముత్యం దుబ్బాక RTC డిపో ఇన్చార్జ్ లింగం గౌడ్ నాయకులు భూమిరెడ్డి సంజీవరెడ్డి కిషన్ రెడ్డి చింతల కృష్ణ లచ్చపేట మాజీ MPTC సభ్యురాలు ఇంగు శోభ తదితరులకు రాఖీ కట్టడం ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారిస్ సిద్దిపేట కేంద్రం ప్రతినిధులు బికే విష్ణు తేజ బికే స్వప్న బి కే ఓంకార్ పాల్గొన్నారు.

## లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి) దేశ ఆర్థిక అభివృద్ధి ఎల్ ఐ సి పాత్ర అనిర్వచనీయమైనదని ఐ సి ఈ యూ ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ అన్నారు. సంస్థ ఏర్పడి దాదాపు 67 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ కార్యాలయం లో జ్యోతిని వెలిగించి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఈ యూ ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ తో పాటు సంస్థలోని సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

# కొత్త రాగం ఎత్తుకున్న బీజేపీ

### ఎన్నికలకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలి

### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



కరీంనగర్ సెప్టెంబర్ 01(వాయిస్ టుడే (భారతదేశాన్ని బీజేపీ ప్రభుత్వ పాలన నుంచి విముక్తి చేయడానికి దేశవ్యాప్తంగా ఇండియా కూటమి ఏర్పడిందని, ఇండియా కూటమి ఏర్పడినప్పటి నుంచి బీజేపీకి వణుకు పుట్టి జమిలి ఎన్నికలంటూ కొత్త రాగం ఎత్తుకున్నదని, రానున్న ఎన్నికల్లో పొత్తులు ఎలా ఉన్నా సీపీఐ శ్రేణులు అందుకు సిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్ లోని స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు చెందిన సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ..బీజేపి పాలనకు చరమగీతం పాడాలని, బీజేపిని గద్దెదించేందుకు ప్రగతిశీల, ప్రజాతంత్ర, వామపక్ష, లౌకిక శక్తుల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న మెజార్టీ ప్రతిపక్షాలన్ని కలిసి ఇండియా కూటమి ఏర్పడిందని అన్నారు. కూటమి ఏర్పడినప్పటి నుంచి బీజేపీకి వణుకు పుట్టిందని, ఇప్పుడు కొత్తగా దేశ వ్యాప్తంగా జమిలి ఎన్నికలు జరపాలని కొత్త రాగం తీయడం, దానికి మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిద్ ఆధ్వర్యంలో కమిటీ వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జమిలి ఎన్నికలు కొత్తమే కాదని, దాన్ని భూతద్దంలో పెట్టి చూడాల్సిన అవసరం లేదని, ప్రజల దృష్టిని మరల్చడానికి బీజేపి కుట్రలు పన్నుతుందని, దేశ ప్రజలు గమనించాలని అన్నారు. రానున్న రోజుల్లో బీజేపీని అధికారంలోకి రాకుండా చేయకతప్పదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని నిలువరించడానికి మునుగోడులో బీఆర్ఎస్ కు మద్దతు ఇచ్చామని, ఈ మద్దతు ఇలాగే కొనసాగిస్తామని బహిరంగ సభలో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పి ఇప్పుడు మాట మార్చాడని విమర్శించారు. మిత్ర ధర్మం మరిచాడని, అంతర్గతంగా బీజేపీతో దగ్గరవుతున్నాడని అనుమానం కలుగుతుందని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో బీజేపిని నిలువరించడానికి జాతీయ పార్టీ సూచన మేరకు కాంగ్రెస్ తో సంప్రదింపులు జరుగుతున్నాయని కానీ అవి పూర్తి స్థాయిలో జరగలేదని తెలిపారు. రోజురోజుకు ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న తరుణంలో రాష్ట్రంలో సీపీఐ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని, ఎన్నికల్లో పోటీ చేసే స్థానాలను గుర్తించి నియోజకవర్గాల్లో పని చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పోటీ చేసే స్థానాలపై ప్రత్యేక దృష్టి పెట్టి కార్యకర్తలు, నాయకులు క్షేత్ర స్థాయిలో పని చేయాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్11 నుంచి 17 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరపాలని, నాటి సాయుధ పోరాట అమరుల స్మారక స్థూపాల వద్ద నివాళ్ళుర్పించి వారి త్యాగాలను నేటి తరానికి తెలియజేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, కరీంనగర్, సిద్దిపేట, పెద్దపల్లి, హనుమకొండ, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల సీపీఐ కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్, కర్రె భిక్షపతి, తాండ్ర సదానందం, గుంటి వేణు, వెన్న సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోనగంటి కేదారి, గడిపె మల్లేష్, గోషిక మోహన్, ఆదరి శ్రీనివాస్, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, భారత జాతీయ మహిళా సమాఖ్య కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శులు కిన్నెర మల్లవ్వ, గూడ పద్మ, మంచాల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్ 1(వాయిస్ టుడే) నిర్దేశిత ప్రభుత్వ కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని, జి. ఓ. 59 కింద రుసుము వసూలు, జీ.ఓ.58, 76 దరఖాస్తుల పరిశీలన, ధరణి పోర్టల్, ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా వెంట వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ ధరణి పోర్టల్ దరఖాస్తుల పరిష్కారం, ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 59 కింద రుసుము వసూలు, జీ.ఓ.58, 76 దరఖాస్తుల పరిశీలన, ఇంటి పట్టాల పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టరేట్ లో ఆర్డీవో లు, తహసిల్దార్లతో సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అధికారులతో సమీక్షిస్తూ, ధరణి పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ధరణిసమస్యలను, పెండింగ్ మ్యూటేషన్ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు.

జిల్లాలో ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించే విధంగా, ఆదాయ, కుల ధృవీకరణ సర్టిఫికెట్లు ప్రజలకు సకాలంలో అందే విధంగా తహసిల్దారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 మొదటి దశ కింద రుసుము వసూలు ప్రక్రియ ప్రణాళిక బద్ధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 రెండవ దశ కింద జిల్లాలో 840 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఇప్పటివరకు 838 దరఖాస్తులు పరిశీలన పూర్తి చేశామని, రెండవ దశలో ఆమోదించిన దరఖాస్తు దారులు చెల్లించాల్సిన రుసుము వసూలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 58 కింద రెండవ దశలో 1414 దరఖాస్తులు వచ్చాయని, 1319 దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని, అర్హులైన లబ్దిదారులకు పట్టాలను పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉత్తర్వు 76 కింద వచ్చిన 1893 దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన వారి నుంచి ప్రభుత్వం నిర్దేశించిన నామ మాత్రపు రుసుము వసూలు చేయాలని అదనపు కలెక్టర్ తహసిల్దార్లకు సూచించారు.

ప్రతి మండలంలో పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను బూత్ స్థాయి అధికారులకు కేటాయించి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఓటర్ జాబితాలో మరణించిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన ఓటర్లు , డబల్ ఎంట్రీ ఓటర్ల పేరు తొలగించే సమయంలో భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో లు మధుమోహన్, వి.హనుమా నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ లు, కలెక్టరేట్ ఈ- సెక్షన్ సూపరింటెండెంట్ పుష్పలత, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందాం

### కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

### తొమ్మిదో ప్యాకేజీ కింద ఉన్న ఎగువ మానేరును ఎందుకు పూర్తి చేయలేదు: కేకే మహేందర్ రెడ్డి

గంభీరావుపేట సెప్టెంబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో మండల అధ్యక్షుడు హమీద్ గ్రామ శాఖ అధ్యక్షులు బలరాం రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దమ్మన్నపేట గ్రామ రైతులు యువకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి కేకే మహేందర్ రెడ్డి గారు స్వాగతం పలికారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు కే బాల్ రెడ్డి ఏ కిషన్ డి రాజిరెడ్డి అవునూరి దేవయ్య బి మురళి రెడ్డి డి సాయి రెడ్డి ఈ నారాయణ వి సాయిరెడ్డి భూమక్క పద్మా రెడ్డి దుంపల రాంరెడ్డి పాప గారి రామ్ రెడ్డి బసిరెడ్డి ఎల్లారెడ్డి బసిరెడ్డి మధు అక్కల చంద్ర గౌడ్ బద్దిపడగ బాలిరెడ్డి జనగామ బాబు వంగలి సాయిలు చెరుకు ఎల్లయ్య దొబ్బ దుర్గయ్య పాయలపాక బాలరాజు అడిగే వినయ్ తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చి తెలంగాణ ప్రజల అరవై ఏళ్ల కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారికి కృతజ్ఞత భావంతో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కి పట్టం కట్టి సోనియాగాంధీ రుణాన్ని తీర్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని తెలిపారు తెలంగాణ రాష్ట్రం వస్తే సబ్బండవర్ణాలు బాగుపడతాయని భావించి ఇచ్చిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబం ఒక్కటే బాగుపడిందని తెలిపారు. నీళ్లు నిధులు నియామకాల మీద జరిగిన ఉద్యమం నేడు తెలంగాణ వచ్చాక నీళ్లు గజ్వేల్ కి నియామకాలు కేసీఆర్ కుటుంబానికి నిధులు బిఆర్ఎస్ నాయకుల జేబుల్లోకి వెళ్లాయని తెలిపారు సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ తొమ్మిదో ప్యాకేజీ కింద ఉన్న ఎగువ మానేరును ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదో ఇక్కడి రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షల రుణ సహాయం మహిళలకు ఐదు వందల కే గ్యాస్ సిలిండర్ రెండు లక్షల రుణమాఫీ అర్హులైన వారందరికీ పెన్షన్లు అధికారంలోకి వచ్చినా మొదటి సంవత్సరంలోనే ఖాళీగా ఉన్న రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తుందని కావున రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ ఎంపిటిసి పరుశరాములు కాంగ్రెస్ నాయకులు ఎడబోయిన ప్రభాకర్ రామచంద్రారెడ్డి అంజిరెడ్డి గంగి స్వామి సతీష్ రెడ్డి , భాస్కర్ విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు యువత అధ్యక్షుడిగా నరసింహారావు



నేలకొండపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి): మండల మున్నూరు కాపు యూత్ అధ్యక్షుడిగా ఆకుల నరసింహారావు ను నియమస్తూ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్ ఉత్తర్వులు జారీ చేశారు .ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన సమావేశంలో నూతన మండల అధ్యక్షుడు నరసింహారావు మాట్లాడుతూ.. మున్నూరు కాపు సమస్యలపై నిరంతరం పోరాడతానని పేర్కొన్నారు .సంఘాన్ని బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు .మండల వ్యాప్తంగా అన్ని గ్రామ కమిటీ ఏర్పాటు చేసి తిరుగులేని సంఘంగా నిలబెడతానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్‌లో చేరిన టిడిపి పాలకుర్తి ఇన్‌చార్జీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు

### ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్



**పాలకుర్తి:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి జాటోత్ ఇందిర, పాలకుర్తి తెలుగు యువత నేత ఎడవెల్లి సన్నీ, ఆకుల శ్రీనివాస్, గుగులోతు నరేశ్, కుర్వ శివ, ఎడవెల్లి నవీన్, పల్లేర్ల వెంకటేశ్, కుర్ర దేవి తదితరులు హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్? ఎస్? పార్టీలో శుక్రవారం చేరారు. వారితో పాటు పాలకుర్తికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపాటి ఎల్లస్వామి, సిరిపాటి మహేశ్‌లు పాలకుర్తి ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు, వార్డు సభ్యుడు వీరమనేని హన్మంతరావుల ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ లో చేరారు. వాళ్ళందరికి మంత్రి, గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం కేసీఆర్, పాలకుర్తి నియోజకవర్గం లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. మంత్రి ఎర్రబెల్లి నాయకత్వంలో తమ గ్రామ అభివృద్ధికి తాము పాటు పడతామని ప్రతిజ్ఞ చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, పార్టీలో కొత్తగా చేరిన వారికి తగిన రీతిలో సముచిత గౌరవ మర్యాదలు ఉంటాయని చెప్పారు. వాళ్లంతా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని, వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు.

# కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి

### తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి

### ఇల్లందు పట్టణంలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం



ఖమ్మం (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని ఇదే మనందరి లక్ష్యమని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇల్లందు పట్టణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్యతో కలిసి శుక్రవారం పర్యటించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. తెలంగాణలోని ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు చేరాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు. ప్రజలు ఆశీస్సులతో రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు.



# విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్న శ్రీనిధి యూనివర్సిటీ యాజమాన్యం

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

మేడిపల్లి,సెప్టెంబర్ 1(వాయిస్టుడే): అకారణంగా డీటైన్ పేరుతో విద్యార్థులను వేధిస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తూ, డీటైన్ కి గల కారణాలు తెలుపాలని యాజమాన్యాన్ని అడిగిన విద్యార్థులపై దాడి చేయడం సిగ్గు చేటు దాడికి నిరసనగా ఘట్కేసర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీనిధి యూనివర్సిటీ యాజమాన్య దిష్టిబొమ్మ దగ్ధం చేసిన (ఏఐఎస్ఎఫ్) శ్రీనిధి యూనివర్సిటీలో జరుగుతున్న విషయాలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఉన్నత విద్యాశాఖ అధికారులు.తక్షణమే చర్యలు తీసుకోవాలి అని పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.



# ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడంలో ఎలక్షన్ కమిషన్ తో పాటు ప్రతిపక్ష పార్టీల పాత్ర కీలకం

### టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓబీసీ డిక్లరేషన్ కో కన్వీనర్ తోటకూర వజ్రేష్ యాదవ్



పిర్జాదిగూడ, సెప్టెంబర్ 01 (వాయిస్ టుడే): ఓట్లు పోల్ కాకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగేలా చూడడంలో ఎలక్షన్ కమిషన్ తో పాటు ప్రతిపక్ష పార్టీల నాయకులు అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓబీసీ డిక్లరేషన్ కో కన్వీనర్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ కెనరా నగర్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఓటర్ లిస్ట్ పై ప్రజల్లో అవగాహన కల్పించి ఏవైనా సవరణలు ఉంటే మార్పులు జరిగే విధంగా కాంగ్రెస్ పార్టీలోని నాయకులు పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కరదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు జంగా చారీ, పవన్ గౌడ్, ఎర్ర ఐలేష్ యాదవ్, ముదిగొండ రమేష్, కౌడే కుమార్ యాసారం నాగేష్ %ఎం%.మజార్,రంగన్న గౌడ్,పంగ రాజు,ఉప్పరి ఉదయ్ కుమార్, మురళి గౌడ్ బర్ల నాగరాజు, శ్రీకాంత్ పటేల్, సుభాష్ జోగు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమానికి పెద్దపల్లి నుండి బయలుదేరి వెళ్లిన ప్రజాప్రతినిధులు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్. సెప్టెంబర్ 1(వాయిస్ టుడే) స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యేందుకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణం నుండి శుక్రవారం ఉదయం బస్సును ఏర్పాటు చేసి పంపినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమానికి జిల్లాలోని జడ్పీటీసీలు ఎంపీపీలు, మునిసిపల్ చైర్ పర్సన్ ల కోసం బస్ సిద్ధం చేసి పంపినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. హైదరాబాదులో హెచ్ఐసీసీలో నిర్వహించే స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగిస్తారని, ఈ కార్యక్రమంలో మన జిల్లా వారు పాల్గొనడానికి బస్సులో పంపినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర సమరయోధుని పరామర్శించిన మాధవి రెడ్డి

నేలకొండపల్లి సెప్టెంబర్ 1(వాయిస్ టుడే): ఇటీవల సతివియోగం కు గురైన స్వతంత్ర సమరయోధుడు కొత్త జనార్ధన్ ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసాయం మాధవి రెడ్డి పరామర్శించారు. శుక్రవారం నేలకొండపల్లి లో నివాసానికి వెళ్లి జనార్ధన్ సతీమణి సుశీల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పేద ప్రజలకు చేసిన సేవలను ప్రశం సించారు. ఆమె మరణం బాధాకరమని పేర్కొన్నారు .ఆమె వెంట పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 2 సెప్టెంబరు , 2023



# 14 భాషల్లో సినిమా



ఇదిలావుండగా 'కథనార్-ది వైల్ట్ సోర్సెరర్' చిత్రం ద్వారా అనుష్క మలయాళ చిత్రసీమలోకి అరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. హారర్ కథాంశంతో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జయసూర్య హీరోగా నటిస్తున్నారు. రోజిన్ అగ్ర కథానాయిక అనుష్క వరుస సినిమాలతో బిజీ అవుతున్నది. ఆమె తాజా చిత్రం 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకురానుంది. థామస్ దర్శకుడు. శుక్రవారం ఈ చిత్ర ఫస్ట్‌గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ సినిమాను రెండు భాగాల్లో రూపొందిస్తామని, 14 భాషల్లో ఏకకాలంలో విడుదల చేస్తామని నిర్మాతలు తెలిపారు. కేరళలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సుదీర్ఘ కెరీర్‌లో ఇప్పటివరకు దక్షిణాది భాషలకే ఎక్కువగా ప్రాధాన్యతనిచ్చిన అనుష్క 'కథనార్-ది వైల్డ్ సోర్సెరర్' చిత్రం ద్వారా పాన్ ఇండియా స్థాయిలో సత్తా చాటడానికి సిద్ధమవుతున్నది.

# ఆ వార్తల్లో నిజం లేదు!



కన్నడ సోయగం రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. తెలుగుతో పాటు హిందీలో కూడా పలు భారీ ప్రాజెక్ట్స్ ఈ భామ చేతిలో ఉన్నాయి. అయితే డేట్స్ సమస్యల కారణంగా ఆమె ఓ చిత్రం నుంచి తప్పుకోనుందని వార్తలు వినిపించాయి. తాజాగా వీటిపై స్పష్టతనిచ్చింది రష్మిక మందన్న. నితిన్ కథానాయకుడిగా వెంకీ కుడుముల దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్నది. అయితే బాలీవుడ్ ఆఫర్లను దృష్టిలో పెట్టుకొని ఆమె ఈ సినిమా నుంచి తప్పుకుందని సోషల్‌మీడియాలో రూమర్స్ వచ్చాయి. వీటిపై రష్మిక మందన్న మాట్లాడుతూ 'ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదు. దీని గురించి అధికారికంగా మీకు ఎవరైనా సమాచారం ఇచ్చారా? అలాంటిదేమీ లేదు కాబట్టి ఆ వార్తలు ఖచ్చితంగా అబద్ధం అని నేను చెప్పగలను' అని పేర్కొంది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో 'పుష్ప-2' 'రెయిన్‌బో' చిత్రాల్లో నటిస్తున్నది.



# సలార్' వాయిదా పడనుందా


ప్రభాస్ కథానాయకుడిగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో తెరకెక్కించిన 'సలార్' చిత్రం వాయిదా పడనుందనే వార్తలు శుక్రవారం సోషల్‌మీడియాలో ప్రచారంలోకి వచ్చాయి. ఈ నెల 28వ తేదీన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. గ్రాఫిక్స్ వర్క్స్ ఇంకా పూర్తి కాకపోవడంతో పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలకు మరింత సమయం పట్టొచ్చని రూమర్స్ వినిపిస్తున్నాయి.దాంతో సినిమా రిలీజ్ ఆలస్యమయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. అయితే ఇవి కేవలం సోషల్‌మీడియాలో వస్తున్న వార్తలు మాత్రమేనని, వీటిలో నిజమెంతో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే అంటున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రభాస్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నారు. జగపతిబాబు, శృతిహాసన్, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు కీలక పాత్రలను పోషిస్తున్నారు.

# టైగర్ హడావిడి మొదలైంది

1970వ దశకంలో చాలామందికి నిద్ర లేకుండా చేసిన పేరు 'టైగర్ నాగేశ్వరరావు'. ఓ సాధారణ దొంగ గురించి కేంద్రప్రభుత్వం ఆలోచించిందంటే 'టైగర్ నాగేశ్వరరావు' స్థాయిని అర్థంచేసుకోవచ్చు. అతని బయోపిక్‌తో 'టైగర్ నాగేశ్వరరావు' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి వంశీ దర్శకత్వం వహిసున్నాడు. అభిషేక్ అగర్వాల్ నిర్మాత. అక్టోబర్ 20న విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్‌ని దర్శక, నిర్మాతలు ప్రారంభించారు. ఇందులో భాగంగా శుక్రవారం అనౌన్స్‌మెంట్ పోస్టర్ విడుదల చేశారు. కథానాయిక నూపుర్ సనన్ పుస్తకాలు పట్టుకుని కాలేజీ అమ్మాయిగా కనిపిస్తుంటే రవితేజ ఆమెను అటపట్టిస్తున్నట్టున్న పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది. మ్యూజికల్ ప్రమోషన్‌లో భాగంగా ఈ నెల 5న ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ విడుదల చేయనున్నారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నట్టు నిర్మాత అభిషేక్ అగర్వాల్ తెలిపారు. ఈ సినిమాకు కెమెరా: మది, సంగీతం :జీవి ప్రకాశ్, మాటలు: శ్రీకాంత్ విస్సా, సమర్పణ: తేజ్ నారాయణ్ అగర్వాల్.



# ఇక సురేందర్‌రెడ్డి వంతు



సినిమా మీద సినిమాలు చేసుకుంటూ జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్నారు పవన్‌కల్యాణ్. ఇప్పటికే హరిహరవీరమల్లు, ఓజీ, ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమాలు నిర్మాణ దశలో ఉండగానే నాలుగో సినిమాకు పచ్చజెండా ఊపేశారాయన. సురేందర్‌రెడ్డి దర్శకత్వం వహించనున్న ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామ్ తాళ్లూరి నిర్మించనున్నారు. వక్కంతం వంశీ కథనందిస్తున్నారు. పవన్‌కల్యాణ్ ఇమేజ్‌కు తగ్గట్టుగా అద్భుతమైన వాణిజ్య హంగులున్న కథాంశంతో ఈ సినిమా రూపొందనున్నట్టు దర్శక, నిర్మాతలు తెలియజేశారు. త్వరలో ఈ సినిమా షూటింగ్ మొదలుకానుంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# భవిష్యత్తుకు స్వాగతం



తమిళ అగ్ర హీరో విజయ్ తన తాజా చిత్రం 'లియో' చిత్రీకరణను ఇటీవలే పూర్తి చేసుకున్నారు. లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. అక్టోబర్ 18న విడుదలకానుంది. ఈ సినిమా తర్వాత వెంకట్‌ప్రభు దర్శకత్వంలో విజయ్ ఓ చిత్రాన్ని చేయబోతున్నారు. ఆయన నటిస్తున్న 68వ చిత్రమిది. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది. తాజాగా ఈ సినిమా కథ గురించి దర్శకుడు వెంకట్‌ప్రభు సోషల్‌మీడియా ద్వారా ఓ హింట్ ఇచ్చారు. హీరో విజయ్ ఫోటోను ఎక్స్ (ట్విట్టర్)లో షేర్ చేసినా ఆయన 'భవిష్యత్తుకు స్వాగతం' అంటూ క్యాప్షన్‌ను జోడించారు. ఈ చిత్రాన్ని సైన్స్ ఫిక్షన్ కథాంశంతో రూపొందించబోతున్నారని, భవిష్యత్తులోకి ప్రయాణం నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా రానుందని చెబుతున్నారు. ఈ చిత్రంలో విజయ్ అన్నాదమ్ములుగా ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. తమిళ హీరోలు ప్రభుదేవా, జై ఈ సినిమాలో భాగం కానున్నట్లు సమాచారం.


# మలయాళ నటి అపర్ణా పి నాయర్ అనుమానాస్పద మృతి



మలయాళంలో టీవీ ధారావాహికల ద్వారా మంచి గుర్తింపును సంపాదించుకున్న నటి అపర్ణా పి నాయర్ (31) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. గురువారం సాయంత్రం తిరువనంతపురంలోని స్వగృహంలో అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా..అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోస్ట్‌మార్టం అనంతరం ఆమె మృతికి గల కారణాలను వెల్లడిస్తామని పోలీసులు పేర్కొన్నారు. మలయాళంలో 'చందనమాల' 'ఆత్మసఖి' 'దేవస్పర్శమ్' 'మైథిలి వీన్‌డుమ్ ఓరుమ్' వంటి పాపులర్ ధారావాహికలతో పాటు 'మేఘతీర్థం' 'ఆచయన్స్' 'కల్కి' వంటి చిత్రాల్లో అపర్ణా పి నాయర్ నటించారు. కుటుంబ సభ్యులతో ఏర్పడిన మనస్పర్థల కారణంగానే ఆమె ఆత్మహత్య చేసుకుందని సన్నిహితులు చెబుతున్నారు. అపర్ణా పి నాయర్‌కు ఇద్దరు పిల్లలున్నారు.

# అంచనాలను నిజం చేసింది

"ఖుషి' చిత్రానికి అంతటా అద్భుతమైన స్పందన లభిస్తున్నది. ఫ్యామిలీ ఆడియెన్స్‌తో పాటు యూత్ బాగా ఎంజాయ్ చేస్తున్నారు. చక్కటి కుటుంబ కథా చిత్రమిది. ఈ మధ్యకాలంలో ఇలాంటి సినిమా రాలేదు' అన్నారు నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్. విజయ్ దేవరకొండ, సమంత జంటగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఖుషి' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో నిర్మాతలు మాట్లాడుతూ 'ప్రతీ షోకు వసూళ్లు పెరుగుతున్నాయని రిపోర్ట్స్ వస్తున్నాయి. ఈ సినిమా ఏ రేంజ్‌కు వెళ్తుందో మరికొద్ది రోజుల్లో చెబుతాం' అన్నారు. దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ 'దేవుడు, నమ్మకాలు, కర్మ సిద్ధాంతం మనదేశంలో వందల ఏళ్ల నుంచి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓ అందమైన ప్రేమకథను చెప్పాలనుకున్నా. థియేటర్లు ఫ్యామిలీస్‌తో కళకళలాడుతున్నాయి. ఓ క్లిష్టమైన పాయింట్‌ను అందరికి అర్థమయ్యే విధంగా సరళంగా చెప్పారని ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ సినిమా విషయంలో మా అంచనాలన్నీ నిజమయ్యాయి. సిద్ధాంతలు వేరైనా ప్రేమించిన మనుషులతో కలిసి ఉండాలని ఈ సినిమా ద్వారా తెలియజెప్పాం.' అన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహాబ్, సినిమాటోగ్రాఫర్ జి.మురళి, మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశి తదితరులు పాల్గొన్నారు.



# కమల్ సినిమా కాపీనా?

పఠాన్' తర్వాత షారుఖ్‌ఖాన్ 'జవాన్'గా రాబోతున్నారు. దాంతో ఈ సినిమాపై అంచనాలు భారీస్థాయిలోనే ఉన్నాయి. అయితే.. ఈ సినిమా కథ విషయంలో ఓ ఆసక్తికరమైన వార్త ఒకటి వినిపిస్తున్నది. కమల్‌హాసన్ 'ఖైదీవేట' సినిమా కథనే అటుఇటుగా మార్చి ఈ సినిమాను అట్లీ తెరకెక్కించినట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. భారతీరాజా దర్శకత్వంలో కమల్ నటించిన 'ఖైదీవేట' 80ల్లో పెద్ద బ్లాక్ బస్టర్. ఆ సినిమాలో కమల్ తండ్రీ కొడుకులుగా ద్విపాత్రాభినయం చేశారు. తండ్రి చట్టం దృష్టిలో నిందితుడు. కొడుకు పోలీస్. తండ్రిని పట్టుకోవడానికి కొడుకు ప్రయత్నిస్తుంటాడు. చివరకు తండ్రి తాను అనుకున్నది సాధించి కొడుక్కి లొంగిపోతాడు. చివరకు చనిపోతాడు. ఇంచుమించు 'జవాన్' కథ కూడా అలాగే సాగుతుందని బాలీవుడ్ వర్గాల సమాచారం. ఏదిఏమైనా కథ మంచిదైనప్పుడు దాన్ని ఎన్నిసార్లు తీసినా ఫర్వాలేదు.. కొత్తగా తీస్తే చాలు జనం ఆదరిస్తారనటానికి గతంలో చాలా సినిమాలను ఉదాహరణగా చెప్పొచ్చు. మరి 'జవాన్'తో షారుక్ హిట్ కొడుతాడో లేదో చూడాలి..

